# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499


GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 134 | మంగళవారం 13-05-2025 | పేజీలు : 12 | వెల - 3


# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?



- రేసులో వెలిచాల, అలోర్స్ నరేందర్‌రెడ్డి
- అసంతృప్తిలో పాత కాంగ్రెస్ నేతలు
- పారాచూట్ నేతలకు పదవులా.. అంటూ ఆగ్రహం
- గాంధీభవన్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు

జిల్లా రాజకీయాలకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కీలక కేంద్రం. అన్ని పార్టీల రాజకీయాలకు ఇదే కేంద్రబిందువై ముందుకు నడిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షుడిని నియమించడంలో పార్టీ అధిషా'నం కొద్ది నెలలుగా తర్జనభర్జన పడుతున్నది. ఇప్పుడు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేకుండా పోయాడు.

**ఫ 'పురుమల్ల' సస్పెన్షన్‌తో..**

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన పురుమల్ల శ్రీనివాస్ వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన ఆ పదవిలో ఉన్నా ఆయన మాట ఏది చెల్లుబాటుకాక ఆయన పంపిన ఏ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడక ఉత్సవ విగ్రహంలా ఉండాల్సి వచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంత ృప్తికిలోనై అందుకు కారణం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంటూ పలు సందరాశేలో బాహాటంగా, సమావేశాల్లో పరోక్షంగా వ్యాఖ్యానిస్తూ వచ్చారు. సమావేశాల్లో ఆయన మాట్లాడిన మాటలు ఆన్‌ది రికార్డు కావడంతో ఈ నియోజకవర్గానికే చెందిన కొందరు నేతలు అధిషా'నానికి ఫిర్యాదు చేశారు. దీంతో షోకాజ్ నోటీస్ ఇచ్చి ఆయన ఇచ్చిన జవాబుతో సంత ృప్తి చెందక టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన ఇంకా కాంగ్రెస్‌లో తన కథ ముగిసిపోలేదని, త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్‌లో తన రాజకీయ భవిష్యత్ ఏమిటో చర్చించిన తర్వాత అసలు కార్యాచరణ ప్రకటిస్తానని,

# ఒక్కరోజు.. ముగ్గురు మంత్రులు.. నాలుగు కార్యక్రమాలు



- ఇన్‌చార్జి మంత్రి ఆనం నేతృత్వంలో డీఆర్సీ సమావేశం
- తాగునీటి ఇక్కట్లు, ఉపాధి పథకంలో లోపాలపై చర్చ
- పొగాకు మార్కెట్‌పై మంత్రులు గొట్టిపాటి, డోలా సమీక్ష
- రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి
- బిజీబిజీగా కీలక ప్రజాప్రతినిధులు

జిల్లాకేంద్రమైన ఒంగోలులో సోమ వారం కీలక ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి అధికార పార్టీకి చెందిన వారు రోజంతా బిజీబిజీగా గడిపారు. ఏకంగా ముగ్గురు మంత్రులతోపాటు జిల్లా నుంచి వివిధ చట్టసభల్లో ప్రాతినిథ్యం వహిస్తున్న ముఖ్య ప్రజాప్రతిని ధులంతా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డీఆర్సీ సమావేశం అనంతరం అదే హాలులో ప్రస్తుత పొగాకు మార్కెట్ తీరుపై ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి సమీక్షించారు. పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీలతోపాటు ప్రధానమైన పొగాకు కంపెనీల ప్రతినిధులు, వివిధ వేలంకేంద్రాల రైతుప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రస్తుతం మార్కెట్లో ధరలు, వ్యాపారుల తీరుపై రైతు ప్రతినిధులు అసంత ృప్తి వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలతోపాటు వేగంగా కొనుగోలు చేయాల్సిన అవసరాన్ని మంత్రుల ద ృష్టికి తీసుకెళ్లారు. తమకు ఉన్న ప్రతికూల



# టెంపుల్‌గా.. పెట్టండి!

## సీఎం చంద్రబాబు ఆదేశాలు

- అన్నవరం, వాడపల్లిలో అమలు
- ఇప్పటికే వేలాదిమందికి అన్నదానం
- మరింత పెంచేందుకు సన్నాహాలు
- అన్నవరంలో నిధుల కొరత
- వాడపల్లిలో అన్నదానానికి ఓకే
- తలుపులమ్మ లోవపై నివేదిక
- 17న అమరావతిలో సమీక్ష



# భానుడు భగ భగ

- ఒక్కసారిగా పెరిగిన ఉష్ణోగ్రతలు
- వడగాడ్పులు, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు
- ఇళ్ల నుంచి బయటకురావడానికి వెనకడుగు
- మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా మారిన రహదారులు

# అంతా.. ఏకరువు



- తాగునీటి సమస్యపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు
- వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి మంత్రి ఆనం
- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు
- సమన్వయంతో పనిచేయాలని సూచన

జిల్లాలో ప్రస్తుత వేసవిలో నెలకొన్న తాగునీటి సమస్యను ప్రజాప్రతినిధులు ఏకరువు పెట్టారు. ప్రజల గొంతులు తడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. డీఆర్సీ సమావేశం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. అందులో ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలపై గళమెత్తారు. ప్రధానంగా తాగునీటి ఇబ్బందులను ప్రస్తావించారు. రక్షిత పథకాలను వేగవంతంగా పూర్తిచే యాలన్నారు. తాగునీటి సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుతం నీటిని తోలేందుకు ముందుకు రావడం లేదన్నారు. అందువల్ల సత్వరమే బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నిధుల లభ్యత, తాగునీటి పథకాల మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే పంపాలన్నారు. గడచిన ఐదేళ్లలో జలజీవన్ మిషన్

# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?

ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నానని చెబుతున్నారు. ఆయన ప్రయత్నాలు అలా కొనసాగుతుండగా మరికొందరు నేతలు మాత్రం నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

**ఫ ఎవరికి వారే ప్రయత్నాలు** కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఎంపీ స్థానంలో పోటీ చేసి పరాజయంపాలైన వెలిచాల రాజేందర్‌రావు, పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అలోర్స్ నరేందర్‌రెడ్డి పేర్లు తెరపైకి వస్తున్నాయి. రాజేందర్‌రావు ఇంతకాలం డీసీసీ అధ్యక్ష పదవికోసం పోటీపడుతూ వచ్చారు. ఆ పదవి వ్యవహారం ఎటూ తేలకపోవడంతో దాంతోపాటు ప్రస్తుతం ఖాళీ అయిన నియోజకవర్గ ఇన్‌చార్జి పదవి కోసం కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం పొందేందుకు మొదటి స్థానంలో పోటీలో ఉండవచ్చని ఈ పదవి కోసం అందరూ ప్రయత్నిస్తున్నారు. రాజేందర్‌రావుకు మద్దతుగా మాజీ కార్పొరేటర్లతోపాటు మరికొందరు ఇప్పటికే డీసీసీ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరడం కోసం గాంధీభవన్‌కు వెళ్లారు. ప్రస్తుతం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ తాను ఇన్‌చార్జి పదవి కోసం ప్రయత్నిస్తున్నానని, మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని ప్రచారం జరుగుతున్నది. మరోవైపు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి శ్రీధర్‌బాబు, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లుగా చెబుతున్న అలోర్స్ నరేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతున్నది. ఈ ఇద్దరు నేతల ప్రచారం చూసిన పాత కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. వీరికి మద్దతు ప్రకటిస్తున్న మాజీ కార్పొరేటర్లందరు ఇతర పార్టీలకు వెళ్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరిన పారాచూట్ నేతలని, వారిని విశ్వాసంలోకి తీసుకుని, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని పట్టుకుని ఉన్న తమలాంటి వారిని విస్మరిస్తున్నారని పాత సీనియర్ నేతలందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు జెండా మోసి, ఎన్నికల్లో ఓట్లేయించిన వాళ్లమైన విస్మరించడం ఏమిటని అసంతృప్తిగా ఉన్నారు. వీరంతా రెండు రోజుల క్రితం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి తమ ఆవేదనను తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుని దృష్టికి, ఇతర ముఖ్యుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సీనియర్ కాంగ్రెస్ నేతలకు న్యాయం చేయాలని కోరితే ఆయన వారికి పార్టీ నాయకత్వం సరైన నిర?యం తీసుకుంటుందని కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని నచ్చజెప్పినట్లు సవ రీచారం. వారు దాంతో సంతృప్తిచెందక గాంధీభవన్‌కు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకోవాలని నిర?యించుకున్నట్లు తెలిసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లను కలిసి ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని కోరాలని నిర?యించుకున్నట్లు సమాచారం.

**ఫ జిల్లా రాజకీయాల్లో కీలకం** గత నాలుగు ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ గెల్చుకోలేకపోయింది. ఈ నాలుగు ఎన్నికల్లో ఒకసారి పొన్నం ప్రభాకర్, రెండుసార్లు ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో ఉన్న చల్మెడ లక్ష్మీనరసింహరావు, నాలుగోసారి పురుమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు. వరుసగా ఈ నాలుగు ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి ఒకసారి, బీఆర్‌ఎస్ నుంచి మూడుసార్లు ప్రస్తుత శాసనసభ్యుడు గంగుల కమలాకర్ గెలుస్తూ వచ్చారు. జిల్లా కేంద్రంలో రాజకీయాలకు కీలకమైన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానం కోల్పోయిన కాంగ్రెస్ వరుసగా రెండు ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోలేకపోయింది. ఈ రెండు ఎన్నికల్లో బీజేపీకి చెందిన ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ఎంపీగా గెలుపొందారు. ప్రస్తుతం ఎంపీగా బీజేపీకి చెందిన సంజయ్ కుమార్, ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తుండగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పదవికాలం ముగిసే వరకు బీఆర్‌ఎస్‌కు చెందిన సునీల్‌రావుమేయర్‌గా ఉన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మెజార్టీ ఓట్లు కరీంనగర్‌లోనే ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మేయర్‌గా గెలవాలంటే ఆ పార్టీకి గట్టిపట్టు ఉండాల్సి ఉంటుంది. కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో ఈ రెండు స్థానాలు గెల్చుకోవాలంటే తీవ్రంగా చెమటోడ్చాల్సి ఉంటుంది. సమన్వయంతో అందరిని కలిసికట్టుగా నడిపించగలిగి కొత్తవారిని ఆకర్షించి ఆహ్వానించేవారు ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, డీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపడితేనే అది సాధ్యమవుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అధిష్టానం ఆ దిశగా ఆలోచించి నిర?యం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అంతా ఏకరువు

కార్యక్రమం కింద పనులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొళాయిల ద్వారా నీటిని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాగునీటి పథకాలను వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**రైతులకు అండగా ఉంటాం** రైతులకు అండగా ఉంటూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి ఆనం తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఉపాధి పథకం ద్వారా కూలీలకు పనుల కల్పనతోపాటు సకాలంలో వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో తొలుత ఆపరేషన్ సిందూర్‌లో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కలెక్టర్ అన్సారియా. మార్కాపురం సబ్‌కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఒక్కరోజు.. ముగ్గురు మంత్రులు.. నాలుగు కార్యక్రమాలు

పరిస్థితులను కంపెనీల ప్రతినిధులు వివరించారు. రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు చేయాలని మంత్రులు సూచించారు. అందుకు బోర్డు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉదయం ఒంగోలు సమీపంలోని ఏడుగుండ్లపాడు వద్ద టీడీపీ నేత, హర్షిణి విద్యాసంస్థల అధిపతి గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మహిళా ఇంజనీరింగ్ కాలేజీని మంత్రులు గొట్టిపాటి, స్వామి ప్రారంభించారు. అనంతరం స్థానిక రంగారాయుడు చెరువు సమీపంలో నూతనంగా రూ.కోటితో నిర్మించిన దేవదాయ, ధర్మాదాయశాఖ జిల్లా కార్యాలయాన్ని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ స్వామి ప్రారంభించారు. మంత్రుల కార్యక్రమాల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, దామచర్ల, సత్య, నూకసాని బాలాజీ, కలెక్టర్ అన్సారియా, జేసీ గోపాలకృష? పాల్గొన్నారు. అలాగే డీఆర్సీ సమావేశానికి వైసీపీకి చెందిన జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు కూడా హాజరై తమ ప్రాంత సమస్యలను ఏకరువు పెట్టారు. టీడీపీ దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గుడూరి ఎరిక్షన్‌బాబుకూడా పాల్గొన్నారు.

# టెంపుల్‌గా.. పెట్టండి!

తిరుపతిలో తినలేకపోతున్నాం.. గత ప్రభుత్వంలో ఇదీ భక్తుల మాట.. ప్రభుత్వం మారింది.. అంతే అన్నదానం అమృతమయంగా మారింది. సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతిలో అన్నదాన ప్రసాదాన్ని అమోఘంగా మార్చారు. నాణ్యతగా ఉండేలా చూస్తున్నారు.. ఒక్క తిరుపతిలోనే కాదు.. జిల్లాల్లోని ప్రధాన ఆలయాల్లోనూ నిత్యాన్న దానం చేయాలని తలంచారు.. దీనిలో భాగంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండు ఆలయాల్లో నిత్యాన్నదానం చేయాలని ఆదేశించారు. అందులో ఒకటి అన్నవరం.. రెండోది వాడపల్లి. అలాగే తలుపులమ్మ లోవ ఆలయంపై నివేదికివ్వాలని సూచించారు. సీఎం ఆదేశాల అమలుకు అధికారులు పరుగులు పెడుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నవరం, వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తు లకు పరిమితి లేకుండా నిత్యాన్నదానం అమ లుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భక్తులు ఎంతమంది వచ్చినా అందరికీ కడుపునిండా భోజనం వడ్డించాలని నిర?యించింది. ఈమేరకు సీఎం చంద్రబాబు ఇటీవల దేవదాయశాఖపై సమీక్ష సందరరేగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఈ రెండు ఆలయాల్లో నిరంతరం భక్తులకు నిత్యాన్నదానం అందుతు న్నా ఇకపై మరింతమందికి భోజనం అందిం చేందుకు అధికారులు కసరత్తు ఆరంభించారు. అన్నవరం దేవస్థానానికి నిధుల కొరత వేధిస్తుం డడం, భోజనశాలలు ఏమాత్రం సరిపోక పోవడంతో దీన్ని ఎలా అమలుచేయాలనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. వాడ పల్లికి నిధులు పుష్కలంగా ఉండడంతో పరిమితి లేకుండా మరింత మందికి అన్న దానం అమలుచేయనున్నారు. తుని ని యోజవర్గంలోని తలుపులమ్మ లోవ ఆల యంలో నిత్యాన్నదానం అసలు ఇంతవరకు లేదు. దీంతో త్వరలో అమలుకు వీలుగా సాధ్యా సాధ్యాలపై ప్రభుత్వం నివేదిక కోరింది.

**భక్తుల కడుపు నింపండి..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్నవరం, వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాలకు ఉభ య తెలుగు రాష్ట్రాల నుంచి వేలల్లో భక్తులు వస్తుంటారు. ఏటా కోట్లలో విరాళాలు అందు తున్నాయి. ప్రస్తుతం అన్నవరం,వాడపల్లి ఆల యాలకు వేలాదిగా వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదాన్ని అందిస్తు న్నారు.అన్నవరం కొండపై నిత్యం నాలుగు వేల మంది భక్తులకు నిత్యాన్నదానం అమలవుతోంది. వాడపల్లిలో శని,ఆది వారాల్లో 50 వేల వరకు, మిగిలిన రోజు ల్లో 10 వేల మంది వరకు భక్తులకు అన్నదానం అందుతోంది. ఈ రెండు ఆల యాలకు కొన్నేళ్లుగా భారీగా భక్తులు తరలివస్తోన్న నేపథ్యంలో మరింత మందికి పరిమితిలేని విధంగా అన్న దానం అందించా లని సీఎం చంద్రబాబు అధికా రులను ఆదే శించారు.ఈ నెల 6న అన్ని ఆలయాల ఈవోలతో అమరా వతిలో సమీక్షించిన సీ ఎం భక్తులకు ఇబ్బందిలేకుండా అన్న దానం అమలు చేయాలని ఆదేశించారు. దీంతో ఈ రెండు ఆలయాల్లో భక్తులకు మరింత మందికి అన్న ప్రసాదం అందనుంది.

**అన్నవరంలో తర్జనభర్జన..** సీఎం ఆదేశాలను తక్షణం అమలుచేసే విష యంలో అన్నవరం దేవస్థానం అధికారులు తల పట్టుకుంటున్నారు. అన్నప్రసాదం సంఖ్య పెరి గితే ఆర్థిక భారం ఎలా మోయాలనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. 1987లో సత్యదేవా నిత్యన్నదాన ట్రస్ట్ ఏర్పాటుచేశారు. ఈ ట్రస్ట్‌లో రూ.64 కోట్లు ఫిక్సిడ్ డిపాజిట్లు ఉన్నాయి. వీటి పై ఏటా రూ.4.5 కోట్లు వడ్డీ లభిస్తోంది. సాధారణ రోజుల్లో నాలుగు వేలు, శని, ఆదివారాల్లో 5 వేల నుంచి 6 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తున్నారు. వడ్డన సిబ్బంది జీతభత్యాలతో కలిపితే ఒక్కో భోజనానికి దేవస్థానా నికి రూ.34 వ్యయమవుతోంది. కార్తీకమాసం వంటి పుణ్యమాసాల్లో ఉదయం నుంచి సాయం త్రం వరకు ఉచిత పులిహోర, దద్దోజన ప్రసాదాన్ని అందిస్తున్నారు. వీటి నిర్వహణకు ప్రస్తు తం లభిస్తున్న వడ్డీ డబ్బులు చాలీచాలనట్టుగా ఉన్నాయి. సీఎం చంద్రబాబుతో ప్రకటనతో పరి మితిలేని నిత్యాన్నదానం ఎలా అమలుచేయాల నేదానిపై ఆలయ అధికారులు మల్లగుల్లాలు ప డుతున్నారు. అన్నవరంలో నిర్విరామంగా అన్న ప్రసాద వితరణ చేయాలంటే సుమారు రోజుకు 10 వేల మందికి అందించాల్సి ఉంటుంది. పైగా దేవస్థానంలో ప్రస్తుతం ఉన్న భోజన హాలు చిన్నగా ఉంది. దీంతో నూతన అన్నప్రసాద భవననిర్మాణం ప్రసాద్ స్కీంలో రూ.11.50 కోట్ల తో మంజూరైంది. తీరా పనులు దక్కించుకున్న కాంట్రాక్టరే సింహాచలం ఘటనలో నాసిరకం పనులతో దొరికిపోవడంతో ప్రభుత్వం అతడిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. దీంతో అన్నవరం ప్రసాద్ స్కీం పనులు ఆగిపోయే పరిస్థితి తలెత్తింది. ఖ ర్చులన్నీ దేవదాయశాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని అక్కడనుంచి వచ్చే ఆదేశాలకనుగుణంగా వ్యవహరిస్తామన్నారు.

**వాడపల్లిలో ఓకే..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి గడచిన కొన్నేళ్లుగా వేలల్లో భక్తులు పోటెత్తుతున్నారు. ఈమేరకు ఆల యం లో నిత్యాన్నదానం అమలు చేస్తున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో అపరిమిత అన్నదానం అమలు చేయాలని సీఎం సూచించారు. ఈ నేపథ్యంలో దీనికి తగ్గ సన్నాహాలను అధికారులు ఆరంభిం చారు. తుని నియోజకవర్గంలోని తలుపులమ్మ ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆల య రద్దీ లెక్కలు సీఎం సమీక్షలో అధికారులు ప్రస్తావించారు. ఇక్కడ కూడా అన్నదానం అమ లు చేయాల్సిన అవసరాన్ని సీఎం ప్రస్తావించా రు. ఈ ఆలయంలో అసలు అన్నదానం అమలు కావడం లేదు. అన్నదానం అమలు సాధ్యాసా ధ్యాలపై తలుపులమ్మ ఆలయ ఈవోను ప్రభు త్వం నివేదిక కోరింది. ఇక్కడకు ఆదివారం 10 వేల మంది వరకు భక్తులు వస్తారని.. మిగిలిన రోజుల్లో వెయ్యి మంది వరకు ఉంటారని అధికా రులు ప్రభుత్వానికి పంపిన నివేదికలో పేర్కొ న్నారు. పైగా ఈ ఆలయానికి వచ్చే భక్తులు సొంతంగా ఇక్కడే వండుకుని తినే ఏర్పాట్లతో వస్తారని.. అన్నదానం అవశ్యకత తక్కువేనని తెలిపారు. అయితే లోవలో అన్నదానం అమలు చేయాలా? లేదా? అనేదానిపై ఈనెల 17న అమరావతిలో జరగనున్న సమీక్షలో స్పష్టత రానుంది. ఆలయాల్లో భక్తులకు అందుతున్న సేవలు, భోజన నాణ్యతపై తరచుగా ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తోం ది. ఏ మాత్రం నాణ్యతలో తేడా ఉందని ఫిర్యా దులు వచ్చినా ఆలయానికి ఇచ్చే పాయింట్లను తగ్గిస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారాక అనేక ఆలయాల్లో అన్న ప్రసాదంలో నాణ్యత రెట్టింపుకావడంతో భక్తులు ఆనందిస్తున్నారు

# భానుడు భగ భగ

అగ్నికార్తెలో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కార్తె రెండు రోజుల క్రితం ప్రారంభంకాగా మొదటి రోజే ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. దీంతో అధిక ఉషో?గ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండ తీక్షణంగా కాసింది. వడగాడ్పులకుతోడు గాలిలో తేమశాతం అధికంగా వుండడంతో విపరీతమైన ఉక్కపోత నెలకొంది. మధ్యాహ్నం రహదారులు నిర్మానుష్యంగా మారాయి. వివిధ పనుల నిమిత్తం ఇళ్లనుంచి బయటకు వచ్చిన వారు ఎండబారిన పడకుండా పలుజాగ్రత్తలు తీసుకున్నారు. ఉపాధి పనులకు వెళ్లిన కూలీలు పలుచోట్ల మధ్యాహ్నం సొమ్మసిల్లిపోయి చెట్ల కింద సేదతీరాల్సి వచ్చింది. జిల్లాలో అత్యధిక మండలాల్లో సోమవారం గరిష‘ ఉషో?గ్రతలు 40 డిగ్రీలకుపైబడి నమోదయ్యాయి. అత్యధికంగా గొలుగొండ మండలంలో 41.8 డిగ్రీలు నమోదుకాగా, వాతావరణంలో నెలకొన్న అనిశ్చితితో సాయంత్రం ఈదురు గాలులు, పిడుగులతో వర్షం కురిసింది. అనకాపల్లిలో 40.4 డిగ్రీల గరిష‘ ఉషో?గ్రత నమోదైంది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జనం భయపడ్డారు. నిత్యం రద్దీగా ఉండే మెయిన్‌రోడ్డులో జనసంచారం బాగా తగ్గిపోయింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ప్రజలు ఎండ తీవ్రత, ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చెరకు రసం, రస్నీ, ఫ్రూట్‌జ్యూస్, శీతలపానీయాల అమ్మకాలు పెరిగాయి. మంగళవారం నుంచి ఉషో?గ్రతలు మరింత పెరుగుతాయన్న వాతావరణ శాఖ సమాచారంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నర్సీపట్నంలో..** భానుడి భగభగలతో జనం బెంబేలెత్తిపోయారు. ఆదివారంతో పోలిస్తే సోమవారం గరిష‘ ఉషో?గ్రత సుమారు మూడు డిగ్రీలు పెరిగింది. మధ్యాహ్నం సమయంలో 39 డిగ్రీలకుపైబడి నమోదు కావడంతో వేడిని తట్టుకోలేక చిన్న పిల్లలు, వృద్ధులు అవస్థలు పడ్డారు. ఉదయం 10 గంటల నుంచే ఎండ తీవ్రత కనిపించింది. దీనికితోడు ఉక్కపోత, వేడిగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**ఎలమంచిలిలో..** ఎలమంచిలి పట్టణంలోని పలు రహదారులు సోమవారం మధ్యాహ్నం నిర్మానుష్యమారి కర్ఫ్యూని తలపించాయి. భానుడి ప్రతాపానికి జనం విలవిలలాడారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే ఎండచుర్రుమనిపించడంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి వెనుకంజ వేశారు. మెయిన్ రోడ్డుతోపాటు పలు రహదారులు నిర్మానుష్యంగా మారాయి. వాణిజ్య, వ్యాపార సముదాయాలు కొనుగోలుదారులు లేక బోసిపోయాయి. ఉక్కపోతతో ఇళ్లల్లో ఉండలేక ఆవరణల్లోని చెట్ల కింద సేదతీరారు. దూర ప్రాంతాలకు సరకు రవాణా చేసే లారీలను జాతీయ రహదారి పక్కన చెట్ల నీడలో నిలుపుదల చేసి, డ్రైవర్లు విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రం వేడి తగ్గిన తరువాత ప్రయాణాన్ని కొనసాగిస్తామని చెబుతున్నారు.

## అహోబిలంలో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 12 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలంలో సోమవారం సాయంత్రం ప్రేమ జంట పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. రుద్రవరం మండలం చిలకలూరు గ్రామానికి ఎల్లప్ప నాయుడు, ఆళ్లగడ్డ మండలం బత్తలూరు గ్రామానికి చెందిన పూల వాసంతి ఇద్దరి నడుమ ప్రేమ వ్యవహారం కొనసాగింది. కాగా ఇటీవల ఎల్లప్ప నాయుడుకు మరో యువతితో వివాహమైంది. కాగా ఈరోజు ఇరువురు ప్రేమ జంట అహోబిలంలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు



# పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు

## 17న పలు ప్లాంట్లకు లోకేశ్ భూమిపూజ

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.22,000 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 2019-24 నడుమ ఈ రంగంలో రూపాయి కూడా పెట్టుబడి రాలేదు. 2024లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 1,800 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంటు, మరో 1,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎసఎస)తో కూడిన సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు కొన్ని సంస్థలతో రాష్ట్ర పునరుత్పాదక ఇంధన సంస్థ ఒప్పందాలు చేసుకుంది. తాజాగా రెండు దశల్లో రెండు గిగావాట్ల బీఈఎసఎస్ ప్లాంట్లను ఆనంతపురం జిల్లాలో స్థాపించేందుకు ప్రతిపాదనలు వచ్చాయని రాష్ట్ర పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధి సంస్థ వెల్లడించింది. ఇందుకోసం 100 కిలోమీటర్ల మేర అదనపు హైవోల్టేజీ (ఈవీహెచ్) లైన్ ట్రాన్స్‌మిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 17వ తేదీన పలు పునరుత్పాదక ఇంధన ప్లాంట్లకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేయనున్నారు. మొదటి దశలో 587 మెగావాట్ల సోలార్ ప్లాంట్, 250.8 మెగావాట్ల విండ్ ప్రాజెక్టులను, 415 మెగావాట్ల బీఈఎసఎస్ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. ఇంటిగ్రేటెడ్ రెన్యువల్ ఎనర్జీ పాలసీని రాష్ట్రప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఏసీఎంఈ సోలార్, రెన్యూ పవర్, గ్రీన్‌కో హోల్డింగ్, యాక్సిస్ విండ్ ఫర్మ్స్, అజూర్ పవర్, మైత్రాస్ వంటి సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యాయి.



## ఏజెన్సీలో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వంద శాతం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన గిరిజన సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో జీవో నంబర్ 3 తెచ్చామని ఈ సందరరేగా సీఎం గుర్తుచేశారు. 2020లో న్యాయ సమీక్షలో రద్దు అయిన ఆ జీవో పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే.. జీవో 3 పునరుద్ధరణకు అవకాశాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. 1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో నూరు శాతం రిజర్వేషన్లు తెచ్చామని, దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళా రిజర్వేషన్ శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000లో జీవో 3 తెచ్చామన్నారు. దీని అమలు ద్వారా 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు దక్కాయన్నారు. అయితే జీవో 3పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా.. వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని సీఎం పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వం దీనిపై సమీక్ష పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. దీంతో సమీక్ష పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. దీని వలన గిరిజనులు జీవో 3 లబ్ధిని కోల్పోయారని సీఎం తెలిపారు.



# విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ఆపద్బాంధవుడు







**- భయపడకుండా సరైన నిర?యాలతో ప్రజల ప్రాణాలు కాపాడాలి**

**- విపత్తు నిర్వహణపై అధికారులకూ అవగాహన కల్పించేందుకే మాక్ డ్రిల్**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో ఏప్రిల్ 12 పల్లె వెలుగు ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయసూర్తీతో వ్యవహరించి సరైన నిర?యాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలను ఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వంటివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహనాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారికీ అవగాహన ముఖ్యం: అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయసూర్తీతో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగియుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడలో వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని.. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం విశేష సేవలందించిందని, ఇప్పుడు విపత్తు స్పందనలో వారిలో నైపుణ్యాలు పెంచేందుకు మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని, డివిజన్లలోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) ఏవీ శంకరరావు, సహాయ డీఎఫ్‌వో కె.వినయ్, ఎస్ఎఫ్‌వో కె.నరేష్, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డా. డి.యుగంధర్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇక కరెంటు బిల్లు కట్టడం ఈజీ



ఉమ్మడి అనంతపురం జిల్లా మే 12 పల్లె వెలుగు ప్రతినిధి బిల్లులోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేమెంట్ చేసే అవకాశం ఉమ్మడి 'అనంత'లో ఈ నెల నుంచి ప్రయోగాత్మకంగా అమలు అనంతపురం టౌన్: విద్యుత్ బిల్లుల చెల్లిం పుల్లో వినియో గదారులు ఇబ్బం దులు పడకుండా ఏపీ ఎస్పీడీసీఎల్ చర్యలు తీసుకుం ది. మే నెలలో నూతన విధా బిల్లులోనే చెల్లిం చాల్సిన మొత్తానికి క్యూఆర్ కోడ్ను జత చేశారు. దీంతో వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాప్ల ద్వారా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి విద్యుత్ బిల్లులను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించవచ్చు. ఈనెలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ వి బిల్లులను ప్రయోగత్మకంగా నాన్ని ప్రవేశ విద్యుత్ బిల్లులోనే పెట్టింది. విద్యుత్ వచ్చిన క్యూఆర్ కోడ్ దారులకు అందిస్తున్నారు.

# థాయిలాండ్ పైపై దీవులు ప్రత్యేక ఆకర్షణ



మంత్రాలయం మే12 పల్లె వెలుగు (ప్రతినిధి) సాగర చరిత్రలో దాగిన పైపై దీవులు పర్యాటకులకు ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణ . థాయిలాండ్ లోని పైపై దీవులలోని సుందర ద ృశ్యాలు మనోహరంగా ఉంటాయి. పగడపు దీవులుగా వీటికి పేరుంది. దీవుల మధ్యలో కొండలు, ఆకొండల్లో గుహలు ప్రాచీకాలం నాటి ఆటవికులు జీవననానికి ఆనవాళ్లు. ఒక హాలీవుడ్ చిత్రం ఇక్కడ షూట్ చేయడంతో , ఈ దీవుల అందం , బయట ప్రపంచానికి తెలిసింది. కాబ్రి అనే రాష్ట్రం పరిధిలో , అండమాన్ సముద్ర మధ్యభాగంలో ఈ దీవులు ఉన్నాయి క్రాబీ దాని సుందర ద ృశ్యాలు, ఉత్కంఠభరితమైన బీచ్‌లు మరియు ద్వీపాలకు ప్రసిద్ధి చెందింది. దాని పగడపు దిబ్బల ద ృశ్యాలు ప్రపంచం లోని అత్యంత అందమైన వాటిలో ఒకటి, ఇదివరకు నగరాన్ని పగడపు డైవింగ్‌కు గొప్ప ప్రదేశంగా చేస్తుంది.

# లేబర్ కోడ్స్ పై యావత్తు కార్మిక వర్గం యుద్ధం ప్రకటించింది






**- సీఐటీయు.**

బేతంచెర్ల మే 12 పల్లె వెలుగు ). లేబర్ కోడ్స్ పై మొత్తం కార్మిక వర్గం మే 20న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతుందని, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో,సిఐటియు పట్టణ జనరల్ బాడీ సమావేశం సిఐటియు నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన సోమవారంజరిగింది .ఈ సందరరేగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు నాయకులు బి.రామాంజనేయులు, సంజీవ నాయుడు, వైబి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ను అడ్డుకోకపోతే, కార్మికుల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. ఇప్పుడు ఉన్న కొద్ది భద్రత కూడా లేకుండా, 29 కార్మిక చట్టాలు పోతాయని, జాతీయ కనీసం వేతనకోడ్ లో రోజుకు అతి తక్కువగా వేతనం నిర?యించిందని, ఇప్పుడున్న 42 కార్మిక చట్టాలు పోరాడి సాధించుకునేవే అని, కార్మిక చట్టాలలో కీలకమైన సమ్మె హక్కును లేబర్ కోడ్స్ కాలరాస్తున్నాయని అన్నారు. కార్మిక వ ృత్తులకు సంబంధించిన బిల్డింగ్, మైన్స్, ఫ్యాక్టరీలు, బీడీ, పోర్టులు, జర్నలిస్టులు తదితర 13 చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. చట్టాలు అన్నింటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెకు ప్రతి ఒక్క కార్మికుడు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు పట్టణ నూతన కమిటీని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు ప్రకటించారు.

**సిఐటియు నూతన పట్టణ కమిటీ ఎన్నిక.** సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి వై ఎల్లయ్య, అధ్యక్షులు సంజీవ నాయుడు, ట్రెజరర్ సిహెచ్ మద్దిలేటి స్వామి, సహాయ కార్యదర్శులు మద్దిలేటి,జి వేణుగోపాల్,నాగేంద్రమ్మ,, నరసింహుడు,ఎస్.కె.భాష,జి.షేభారాణి ,ఉపాధ్యక్షులుగా బి. రామాంజనేయులు, ఎస్ ఖాజా బాషా, పి.వెంకటరమణ, కె.రాజబాబు, కమిటీ సభ్యులుగా 16 మందిని ఎన్నుకోవడం జరిగింది.

# థాయిలాండ్ పైపై దీవులు ప్రత్యేక ఆకర్షణ




మంత్రాలయం మే12 పల్లె వెలుగు (ప్రతినిధి) సాగర చరిత్రలో దాగిన పైపై దీవులు పర్యాటకులకు ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణ . థాయిలాండ్ లోని పైపై దీవులలోని సుందర ద ృశ్యాలు మనోహరంగా ఉంటాయి. పగడపు దీవులుగా వీటికి పేరుంది. దీవుల మధ్యలో కొండలు, ఆకొండల్లో గుహలు ప్రాచీకాలం నాటి ఆటవికులు జీవననానికి ఆనవాళ్లు. ఒక హాలీవుడ్ చిత్రం ఇక్కడ షూట్ చేయడంతో , ఈ దీవుల అందం , బయట ప్రపంచానికి తెలిసింది. కాబ్రి అనే రాష్ట్రం పరిధిలో , అండమాన్ సముద్ర మధ్యభాగంలో ఈ దీవులు ఉన్నాయి క్రాబీ దాని సుందర ద ృశ్యాలు, ఉత్కంఠభరితమైన బీచ్‌లు మరియు ద్వీపాలకు ప్రసిద్ధి చెందింది. దాని పగడపు దిబ్బల ద ృశ్యాలు ప్రపంచం లోని అత్యంత అందమైన వాటిలో ఒకటి, ఇదివరకు నగరాన్ని పగడపు డైవింగ్‌కు గొప్ప ప్రదేశంగా చేస్తుంది.

# అర్జీదారులు సంత ృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

## ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు పల్లె వెలుగు...అర్జీదారులు సంత ృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇంచార్జి కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు...అలాగే అర్జీదారులతో గౌరవపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 23, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ పిడి, డ్వామా పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించండి

గ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. తద్వారా గుర్తించిన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. 25 వేల సిసిఆర్సి కార్డుల జారీ చేయాలని జిల్లాకు లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు.. ముందుగానే అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి సీసీఆర్సీ కార్డులు ఇప్పించిన ఎడల వారు ప్రైవేట్ వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకోకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవచ్చునన్నారు.. గ్రామసభలు ఏర్పాటు చేసుకునేందుకు షెడ్యూల్ ను తయారు చేసుకోవాలని, అదే విధంగా గ్రామసభలు ఎప్పుడు నిర్వహిస్తున్నారనే విషయాన్ని ప్రజలకు ముందుగానే తెలియచేయాలని సూచించారు. దేవాదాయ శాఖ , వక్ఫ్ శాఖల అధికారులు కూడా ఈ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని, వాటికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో రెండవ స్థానంలో నిలిచిన పచ్చిగోళ్ళ నాగసాయి దివ్యశ్రీ



మంత్రాలయం మే12 పల్లె వెలుగు (ప్రతినిధి) పచ్చిగోళ్ళ నాగసాయి దివ్యశ్రీ. వీరిది అతి సామాన్య కుటుంబం. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నివసిస్తున్నారు. తాజాగా వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచింది.మీరు సైతం తల్లిదండ్రుల కలలు నెరవేర్చండి. చదువులో రాణించి మీభవితకు పక్కా పునాదులు వేసుకోండి. అప్పుడే కన్నవారి కలలకు సాకారం లభిస్తుంది.

# రైతులు రాయి రాయితీ వ్యవసాయ పరికరాలు ఉపయోగించుకోవాలి... గిత్త.



జూపాడుబంగ్లా మే 12 పల్లె వెలుగు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారికి యంత్ర పరికరాలను సబ్సిడీతో అందజేస్తుందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య అన్నారు. జూపాడు బంగ్లా మండలంలోని పీ లింగాపురం గ్రామంలో నారాయణ అనే రైతుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన రోటవేటర్ ఆయన అందజేశారు. ఈ సందరరేగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే జయ సూర్య మాట్లాడుతూ వ్యవసాయ అభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను అందజేయడం జరుగుతుందన్నారు. ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్ గ్రీశ్వర్ రెడ్డి, తర్తూరు దేవస్థానం చైర్మన్ నారాయణరెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కట్ట పరమేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు మోహన్ రెడ్డి,క ృషా?రెడ్డి,రవి కుమార్ యాదవ్, సుధాకర్,పెద్దన్న అధికారులు పాల్గొన్నారు.

# భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి



బయటి సహాయం అవసరం లేదు. భారతదేశం చైనా మధ్య సైనిక ఉద్రిక్తతలు తగ్గించడానికి రష్యా తీవ్ర ప్రయత్నం ప్రారంభించింది, దీనికి భారతదేశం మరియు చైనా మధ్య మంగళవారం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మరియు చైనారాష్ట్ర కౌన్సిలర్లు మరియు విదేశాంగ మంత్రులు హాజరు అయ్యారు. వాంగ్ యి కూడా హాజరు అయ్యారు. రష్యాలోని భారతరాయబారి బాల వెంకటేష్‌తో రష్యా దౌత్య పరమైన నిశ్చితార్థం జూన్ 17న ప్రారంభమైంది, రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి ఇగోర్ మోర్గులోవ్ భారతదేశం మరియు చైనా మధ్య హిమాలయ సరిహద్దులో వాస్తవ నియంత్రణరేఖ వెంట పరిణామాలతో సహాప్రాంతీయ భద్రతపై చర్చించారు వర్మ. జూన్ 15న గల్వాన్ లోయలో భారత మరియు చైనాసైనికుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఈసమావేశం జరిగింది. రష్యా జోక్యం చేసుకోదు మరియు భారతదేశం మరియు చైనా తమ సరిహద్దు వివాదాన్ని ద్వైపాక్షికంగా పరిష్కరించు కోవాలని కోరుకుంటున్నట్లు ఒక సీనియర్ రష్యన్ శాసన సభ్యుడు అన్నారు, ఇది వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) వద్ద భారతమరియు చైనా దళాల మధ్య ఐదు వారాలుగా కొనసాగుతున్న సైనిక ప్రతిష్టంభనలో భాగం. భారతదేశంలోని రష్యా రాయబారి నికోలాయ్ కుడాషేవ్ గత వారం విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లాను కలిసినప్పుడు ఎల్ఏసి వద్ద పరిస్థితి గురించి చర్చించారు.

# నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 10 అర్జీలు




కర్నూలు పల్లె వెలుగు ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి, అర్జీదారుల్లో సంత ృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువులోగా వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10 వచ్చాయి. ఒక్కొక అర్జీదారుడి నుండి సమస్యను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. ఎల్బీజి నగర్ నందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులను పూర్తి చేయాలని రహంతుల్లా, అబ్దుల్ సలాం, తదితరులు కోరారు. 2. మద్దూర్ నగర్ మున్సిపల్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 18 నందు డ్రైనేజీ కాలువ లేదని, షాపు ఆనుకుని ఉన్న బంకులను తొలగించాలని షాపు లీజుదారురాలు జి.హనుమంతమ్మ ఫిర్యాదు చేశారు. 3. వీకర్ సెక్షన్ కాలనీ తన నివాసాల వద్ద సిసి డ్రైనేజీ కాలువ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు షేక్.ఫారుఖ్ విన్నవించారు. 4. టిడ్కో గ ృహం కొరకు తన దరఖాస్తు ఉపసంహరించుకున్నందున తాను చెల్లించిన డిడి నగదును తిరిగి వెనక్కి ఇవ్వాలని పి.మద్దయ్య కోరారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవంవేడుకలు.



మర్రిపాడు మే 12పల్లె వెలుగు : మర్రిపాడు మండలం మర్రిపాడు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా నందు మర్రిపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముప్పాళ్లవెంకట్ చౌదరి ఆధ్వర్యంలో%ఎ%ప్రభుత్వ వైద్యాధికారి గోపి నాథ్ తో కలిసి అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకోవటం జరిగింది . ఈ సందర్భంగా నర్సులందరని సత్కరించి స్వీట్స్ పంపిణీ చేయటం జరిగింది.తల్లి కంటే ముందు బిడ్డను చూసేది నర్స్, దేవుడు లాంటి వైద్యుల తర్వాత అలాంటి సేవలను అందించేది నర్స్. నిస్వార్థ సేవ చేస్తూ ప్రతి రోగినీ సొంత వారిలా చూసుకుని రోగ నివారణ చేసేది నర్సు అని ముప్పాళ్ల వెంకట్ చౌదరి కొనియాడారు. నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి చెన్నక ృష?రెడ్డి,ఆరికట్ల పుల్లయ్య నాయుడు, తోడేటి నరేష్, పటాన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల ఎంపిక



మర్రిపాడు మే 12 పల్లె వెలుగు : అన్నదాత సుఖీభవ కింద అర్హులైన రైతులను గుర్తించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ తెలియజేశారు. వెబ్ ల్యాండ్ నందు భూమి గల రైతుల వివరాలను అన్నదాత సుఖీభవ వెబ్సైట్ నందు పొందిపరిచి ఉన్నారు మే నెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవా కేంద్రం నందు, నమోదు చేస్తున్నారు అని తెలియజేశారు ప్రతి రైతు తమ యొక్క ఆధార్ కార్డు మరియు భూమి వివరాలు కలిగిన 1 బి తీసుకుని రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పరిశీలించుకోవాలని తెలియజేశారు.ఈ ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ/- 14000 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం రూ/- 6000 చొప్పున మొత్తం 20000 /-వేల రూపాయలు సాగు ఖర్చులు కొరకు జమ చేయడం జరుగుతుంది అని అన్నారు.

**పథకానికి అనర్హులు:-** 1.ఒక సంస్థకు సంబంధించిన భూములు కలిగిన వారు. 2.రాజ్యాంగ పదవులలో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్, మేయర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు). 3. ఆదాయ పన్ను చెల్లించేవారు. 4. ఉద్యోగస్తులు రిటైడ్ అయిన ఉద్యోగస్తులు పదివేల రూపాయలు జీతం తీసుకునేవారు. 5. ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులు న్యాయవాదులు. 6. జామాయిల్ ,సరుగుడు, ఎర్రచందనం పెంచుతున్న రైతులు అన్నదాత సుఖీభవ -పథకానికి అనర్హులు

**అన్నదాత సుఖీభవాకి అర్హులు:-**

వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమలు సాగుభూమి ఉన్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి కి అర్హులు అవుతారు కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని ఈనెల 20వ తేదీ లోపు రైతు సేవా కేంద్రంలో సంప్రదించి పరిశీలించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. రామ్మోహన్ తెలియజేశారు.

## అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు. కౌలు గుర్తింపు కార్డు పొందండి



పల్లె వెలుగు వెలుగోడు: మండల స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలకు సబ్సిడీ విత్తనాలకు ఎరువులకు కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరి కావున కౌలు చేసే రైతులు సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,మండలంలోని గుంతకందాల గ్రామ రైతులు ప్రక ృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీరకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్టి మురారి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీవో నాగజ్యోతి ఐసిడిఎస్ సిడిపిఓ కోమల ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది జనార్ధన్ శ్రీనివాసులు శివమ్మ రామయ్య తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల నివాస స్థలాలను క్రమబద్ధీకరించాలి.





### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్.

బద్వేల్ మే 12 పల్లె వెలుగు : బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు లో గల భగత్ సింగ్ నగర్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శాఖ 3.వ మహాసభ పడిగే వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందిన పేద ప్రజలు గ్రామాలలో పనులు లేక ఉపాధి నిమిత్తం బద్వేలు పట్టణం కు వచ్చి ప్రభుత్వ స్థలాలు నందు స్థిరనివాస గ ృహాలు ఏర్పాటు చేసుకొని. ఆశ్రయం పొందుతున్నారని వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పేదల యొక్క నివాస గ ృహాలను క్రమబద్ధీకరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిరావించి వంద సంవత్సరాలు గడుస్తున్న ఈ నేపథ్యంలో మహాసభలో ప్రారంభం అవటం శుభ పరిణామం ఎర్రజెండాను మరింత అభివ ృద్ధి పరిచి పేదలకు. నిరాశ్రయులకు. అండగా నిలపాల్చిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్. పట్టణ కార్యదర్శి పి. బాలు. డిహెచ్ పిఎస్ నాయకులు గూడూరు పెంచలయ్య. మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ. నాగ సుబ్బయ్య. ఏసన్న. సుబ్బారెడ్డి. రమణయ్య. కాలనీ వాసులు సానుభూతిపరులు. అభిమానులు పాల్గొన్నారు.

## నీళ్లు లేక అల్లాడుతుంటే గ్రామ సర్పంచి కి గాని అధికారులుకు గానీ పట్టదా

### సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు



కొత్తపల్లి: పల్లె వెలుగు : మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ దళితులుకు నీళ్లు లేక కష్టాలనుభవిస్తుంటే సర్పంచ్ గాని అధికారులు కానీ పట్టదా అని పి రాజరత్నం ఎం గోపాల్ ఎన్.దాసు విమర్శించారు సోమవారం నాడు ఎస్సీ కాలేజీలోని కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గురువారం శుక్రవారం శనివారం ఎస్సీ కాలనీలో గత నాలుగు రోజులుగా పైప్ లైన్ కు నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గ ృహ అవసరాలకు పశువులకు నీళ్లు తెచ్చుకోవాలంటే అనేక అవస్థలు గురికావాల్సి వస్తుంది గ్రామ పంచాయతీ కార్యదర్శి సెలవుల్లో ఉండడంతో గ్రామ సర్పంచ్ కు సమస్యను విన్నవిస్తే నీళ్లు రోజు వదులుతూనే ఉన్నాము అయినా మీకు నీళ్లు రాకపోతే నేనేం చేయలేను మీ ఇష్టం వచ్చిన వాళ్లకు ఫిర్యాదు చేసుకోండి అని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు ఎంపీడీవో కు ఫోన్లో ఫిర్యాదు చేస్తే ఆన్లైన్లో మీటింగ్ లో ఉన్నాను తర్వాత మాట్లాడతాను అని సమాధానం చెబుతున్నారు ఇప్పటికైనా గ్రామ సర్పంచి అధికారులు దళిత కాలనీ పై వివక్షత చూపకుండా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేకపోతే దళిత కాలనీ ప్రజలతో ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పద్మమ్మ రమేష్ పి ఏసన్న క ృపాకర్ ప్రకాషమ్మ నరసింహుడు దావీదు పాల్గొన్నారు

# ఆసుపత్రి నందు డాక్టర్స్?తోపాటు నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి






### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

కర్నూలు పల్లె వెలుగు ........కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారనీ మరియు వైద్యరంగంలో కీలకమైన నర్సు వ ృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన "ఫ్లోరెన్స్ నైటింగేల్ " పుట్టినరోజు సందరరేగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారు అని అన్నారు.ఆసుపత్రి నందు డాక్టర్స్?తోపాటు నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివనీ అన్నారు . అనంతరం " ఫ్లోరెన్స్ నైటింగేల్ "విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోడుమూరు శాసన సభ సభ్యులు బొగ్గుల దస్తగిరి తెలంగాణ ఆసుపత్రి నందు సేవ చేస్తున్న నర్సులు నిజంగానే సేవామూర్తులు.. ఆసుపత్రి నందు పేషెంట్లు చికిత్స చేయండి అని చేరిన నాటి నుంచి కోలుకొని తిరిగి వెళ్ళేవరకు వెన్నంటే ఉండి వారు సేవలు చేస్తారు. అనుక్షణం నర్స్, సిస్టర్ అంటూ పిలిచినా విసుగు చెందకుండ వస్తారు అని అన్నారు. డాక్టర్లకు, ఇటు రోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ స్వీయ రక్షణతోపాటు%ా% బాధితులను కూడా రక్షించేందుకు పాటుపడుతున్నారు. ఇంతటి సేవ చేస్తూ ఉద్యోగంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కోంటూ.. వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి దూరంగా ఉంటూ ఈ కష్ట కాలంలో సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క నర్సుకు మనస్పూర్తిగా ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రే2, విమలమ్మ, ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్, సి హెచ్. వెంగల్ రెడ్డి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ అభివృద్ధికి చందా

బనగానపల్లె మే 12 పల్లె వెలుగు నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివ ృద్ధికి సోమవారం ఆదోని వాస్తవ్యులు గుమ్మనూరి రాజేశ్వరి వారి కుటుంబ సభ్యులు 1,50,000/- రూ చందాను ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.



# శ్రీకాంత్ మృతికి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

పాములపాడు మే 12 పల్లె వెలుగు :

వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త మ ృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకురి రామ సుబ్బమ్మ ,సింగపూరు టేకురి నాగేశ్వరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం నాయకులు పూలమాల నివాళులు అర్పించి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ)అక్రొాడే,మాజీ ఎంపీటీసీ శివకుమార్,సుబ్బారావు,రాజేష్,బోనపల్లె వినయ్,యువరాజు, నాగేశ్వర నాయక్,నెంబర్ లక్ష్మన్న, చంద్ర,నాగరాజు, చిన్నస్వామి ఆచారి, జీవన్న,చిన్న హుస్సైనయ్య,మద్దూరు ప్రసాద్,రాధ క ృష?,మహానంది, తాటిపాటి నాయుడు,ఎల్లసుబ్బడు, తదితరులు పాల్గొన్నారు.



# రీఓపెన్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించండి





## -పిజిఆర్ఎస్ కు 203 దరఖాస్తులు
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మే 12 .పల్లె వెలుగు ):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల సమాచారాన్ని వెబ్సైట్ నందు అర్జీదారులు సమస్య తాలూకు తాజా పరిస్థితులను తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల తాజా సమాచారాన్ని" వెబ్సైట్ నందు అర్జీదారులు తెలుసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు అర్జీల నమోదు, ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని కూడా తెలుసుకునేందుకు 1100 నెంబర్ ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే మాత్రమే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అధిక శాతం వస్తున్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 47 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 7 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 42.84 శాతం సేకరించడం జరిగిందని ఇంకా గోస్పాడు, బండి ఆత్మకూరు, రుద్రవరం, నందికొట్కూరు మండలాల్లో తక్కువ శాతం పూర్తి చేశారని మెరుగైన పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని డివిల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 4 శాతం పెండింగ్ ఉందని అందులో ఆళ్లగడ్డ (రూరల్), నందికొట్కూరు (అర్బన్), పగిడ్యాల, డోన్ (అర్బన్) తదితర మండలాల్లో వెరసి మొత్తం 26,052 పెండింగ్ ఉన్నాయని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి నంద్యాల (అర్బన్), సిరివెళ్ల, ఆళ్లగడ్డ మండలాల్లో 2044 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 94, సిటిజెన్ ఈకేవైసి 2,47,988 మందికి పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్, మైగ్రేట్ వితిన్ ఎపి కోఆర్డినేట్స్, వాహన డేటాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న డేటాను త్వరితగతిన సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు 975 మార్గదర్శులను గుర్తించడం జరిగిందని, ఆళ్లగడ్డ మండలం నుండి ఇంకా మార్గదర్శుల నివేదిక రావాల్సి ఉందని వెంటనే పంపేలా చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంగమేశ్వరం వద్ద క ృషా? నదిలో అనుమతులు లేకుండా బోట్లు నడపడం జరుగుతోందని సదరు అనుమతులకు సంబంధించి పర్యాటకశాఖ అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని నివేదిక ఇవ్వాలని ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న సిహెచ్సి, పిహెచ్సి ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సమయ పాలన పాటిస్తూ పేదలకు ఓపికతో మెరుగైన వైద్య సేవలు అందించేలా క ృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే.... జయ సూర్య.



**జూపాడుబంగ్లా మే 12 పల్లె వెలుగు )** రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలకు అండగా ఉంటూ వివిధ రోగాల బారిన పడ్డ వారికి చేయూతనిస్తున్న రని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య అన్నారు. జూపాడు బంగ్లా మండలంలోని లింగాపురం గ్రామంలో వేలే క ృష?య్య అనే బాధితుడికి ఒక లక్ష 38,490 చెక్కును అందజేశారు. సోమవారము గ్రామానికి చెందిన గ్రామానికి వెళ్లి బాధితులు ఇంటి దగ్గరే స్వయంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని చదివి వారికి వినిపించారు. ఆపదలో ఉన్నవారికి అండగా ముఖ్యమంత్రి ఉన్నారని ఆయన మేలును ఎప్పుడూ కూడా మర్చిపోకూడదని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో టిడిపి కార్యాలయం ఆవరణలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జయంతి వేడుకలను కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్రంలో పార్టీని ప్రభుత్వ సంక్షేమాన్ని ఒకే తాటిపైకి నడిపించడంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క ృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అనుసంధానం చేసుకుంటూ అందుబాటులో ఉంటూ రాష్ట్రంలో టిడిపి సభ్యత్వాన్ని కోటిపైగా చేర్పించిన ఘనత పల్లా కె దక్కుతుందన్నారు. టిడిపి పార్టీ సభ్యత్వం కలిగిన వారికి ప్రమాదాల బారిన పడ్డ మ ృత్యువాత పడ్డ ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్ గిరీష్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, రవికుమార్ యాదవ్, సుధాకర్,గోరె సాహెబ్, రమణారెడ్డి,శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కట్ట పరమేశ్వర్ రెడ్డి,సాయి ప్రకాశ్ రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** పిజిఆర్ఎస్ అర్జీలకు నిరీ?త గడువులోపుగా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు సమస్య తమ శాఖ పరిధిలోనికి రాని పక్షంలో నిరీ?త గడువు వరకు ఉంచకుండా వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేయాలనిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అధికారులు అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకొని చక్కని పరిష్కారాన్ని చూపించాలని, పరిష్కారం కానీ సమస్యలు ఉంటే అర్జీదారునికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేకపోతున్నామో అర్థమయ్యేలావివరించాలన్నారు.ఈ రోజు జరిగిన పి జి ఆర్ ఎస్ ద్వారా 187 అర్జులను స్వీకరించగా వాటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.లి పెంటపాడు మండలం ప్రత్తిపాడు శివారు పగులంపాడు గ్రామానికి చెందిన గజ్జరపు శంకరనారాయణ అర్జీని సమర్పిస్తూ నా ఇద్దరు కుమార్తెలు, నా భార్య నన్ను ఇంటి నుంచి గెంటేసారని, నేను ప్రస్తుతం ఉండ్రాజవరం వద్ద ఆశ్రమంలో డబ్బులు కట్టి ఉంటున్నానని, ఇప్పటివరకు నా మిత్రులు ఆశ్రమానికి డబ్బు కట్టారని, ప్రస్తుతం వారు కూడా డబ్బు కట్టలేమన్నారని, నా సమస్య గురించి తాడేపల్లిగూడెం ఆర్డీవో గారికి విన్నవించగా నాకు ఏ విధమైన న్యాయం జరగలేదన్నారు. డబ్బు కట్టకపోతే ఆశ్రమం నుండి బయటకు వెళ్లి పొమ్మంటున్నారని, కావున నాకు న్యాయం చేయాలని కోరారు. భీమవరంలోని బలుసుమూడికి చెందిన రమణ కాక్షాయిని దేవి అర్జీని సమర్పిస్తూ, తాను వికలాంగురాలునని (90 శాతం ఆర్థోపెటిక్) ప్రస్తుతం నెలకు 6 వేలు పింఛను పొందుతున్నానని, తాను నిలబడే పరిస్థితి లేదని వీల్ చైర్ కు మాత్రమే పరిమితమయ్యానని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నానని తనకు ప్రభుత్వం ఇచ్చే 15 వేల రూపాయలు పించన్ మంజూరు చేయాలని కోరారు. పెనుమంట్ర మండలం వెలగలవారిపాలెంకు చెందిన వేదాల రాంబాబు తనకు ముగ్గురు కుమారులని, తన రెండో కుమారుడైన వేదాల రమేష్ ములపర్రు గ్రామంలో నివాసం ఉంటున్నాడని, అతనికి ఒక కొడుకు, కుమార్తె ఉన్నారని వారి ఉన్నత చదువుల కోసం నా పెద్ద కుమారుడు, మూడో కుమారుడు నుండి 20 లక్షల రూపాయలు ఇప్పించానని, అంతేకాకుండా ఒక ఎకరం పొలం కూడా అతనికి రిజిస్టర్ చేయడం జరిగిందని, అప్పటినుండినాయోగక్షేమాలు పట్టించుకోవడం లేదన్నారు. వాడి సోదరులకు డబ్బు తిరిగి ఇవ్వకుండా, నా యోగక్షేమాలు పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, కావున నా కుమారుడు రమేష్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా అర్జీని సమర్పించారు. భీమవరం మండలం, గొల్లవానితిప్ప గ్రామస్తుడు నవ్వుంద్రు రాజేంద్రప్రసాద్ అర్జీని సమర్పిస్తూ, తనకు భీమవరం పట్టణంలో 150 గజాల స్థలం ఉందని దానిలో ఇల్లునిర్మించుకోవాలనుకుంటున్నానని, బ్యాంకు లోనుకు దరఖాస్తు చేసుకోగా మున్సిపాలిటీ వారి నుండి ప్లాన్ కావాలన్నారు. దీనిపై మున్సిపాలిటీని సంప్రదించగా స్వీయ ద ృవీకరణ సరిపోతుందని ఫ్లెక్సీలు పెట్టారన్నారు. ప్లాను ఇవ్వకపోతే బ్యాంకు రుణం మంజూరు కాదని, కావున దయచేసి మున్సిపాలిటీ వారు బ్లూ ప్రింట్ ప్లాన్ ఇచ్చే విధంగా మున్సిపాలిటీకి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. భీమవరానికి చెందిన ఆకుల రమేష్ అర్జీ సమర్పిస్తూ భీమవరం రూరల్ మండలం దిరుసుమర్రుగ్రామపంచాయతీ అవినీతికి చిరునామాగా మారిందని, అధికారులు, ఉద్యోగులు అంతా ఏకమై నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, కార్యదర్శి ఇష్ట రాజ్యాంగవ్యవహరిస్తున్నారని, పంచాయతీ నిధులు నేరుగా తన సొంత అకౌంట్ కి బదిలీ చేసుకుంటున్నారని, 2019 నుండి 2025 ఏప్రిల్ వరకు అధికారులతో పూర్తిస్థాయి విచారణ జరిపించి దోషుల పై చట్టపరమైన తీసుకోవాలని కోరారులి భీమవరం మండలం యనమదుర్రు గ్రామపంచాయతీ దేగాపురం ఏరియా రైతులు అర్జీ సమర్పిస్తూ, మా పంట పొలాలకు నీరు వెళ్ళుటకు మరియు ఉమ్మడి పుంత మార్గం ఉందని, కొంతమంది బోది ఆక్రమించుకుని చెత్తా చెదారంతో పూడ్చి వేయడం, బోధిలో మురికి నీటిని వదలడం వల్ల పంట నీరు కలుషితం అవుతోందని, కావున పూర్వం నుండి ఉన్న పుంతను సర్వే చేయించి రైతులకు ఇబ్బంది లేకుండా చూసి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, వయోవ ృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి ఇంట్లో విషాదం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె మే 12 పల్లె వెలుగు** బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు లింగాల శివా రెడ్డి ఇంట్లో విషాదం చోటు చేసుకుంది ఆయన కోడలు లింగాల రమాదేవి (43 సంవత్సరాలు) సోమవారం గుండెపోటుతో మ ృతి చెందారు.దీంతో ఆ కుటుంబంలో విషాదము అలముకుంది విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గ్రామానికి చేరుకుని ఆమె మ ృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విషాదంలో మునిగిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు , అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంట ఉండి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు ):** నంద్యాల పట్టణంలో బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆడవారికి ఇది ఎంతో ఆర్థికంగా ఆసరాగా ఉంటుందన్నారు.బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న మహిళలు వారి పేర్లను నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ నేర్చుకోవాలని తెలిపారు 90 రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని . ఎవరికైతే ఈ కార్యక్రమంలో 80 శాతం హాజరు ఉంటుందో వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కావున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ , కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల సూపర్వైజర్ బాల హుస్సేన్ , మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం అసదుల్లా ,11వ వార్డు టిడిపి ఇన్చార్జి కట్టెల అఫ్జల్ బాషా , మా భాష ,కరిముల్లా , ఫారత్ , గుర్రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.
## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో మే,12 పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు . క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డి పల్లె కు చెందిన కె. వెంకటలక్షుమ్మ తన ఇంటి ముందు సిసి రోడ్డు వేయవలసిందిగా, అలాగే తన పొలం వద్ద కరెంట్ పోలు, ట్రాన్సార్మర్ ఇవ్వాలని అభ్యర్తించారు. కడప మండలం, మామిల్లపల్లి కు చెందిన ఉరవకొండ ప్రమీల రాణి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ నందు అడ్మిషన్ సీట్ కొరకు విన్నవించారు. కడప గాంధీ నగర్ కు చెందిన ఎం. గంగా దేవి పులివెందుల టౌన్ లోని ఎస్టీ బాయ్స్ హాస్టల్ ను నైట్ షెల్టర్ గా నిర్వహించే కినుటకు అనుమతి కొరకు అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రమనీయం.... రథోత్సవం




## -వైభవంగా ఈశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం
## -రథోత్సవ కార్యక్రమంలో ఆశేషంగా పాల్గొన్న భక్తులు

**కొత్తపల్లి: పల్లె వెలుగు** గువ్వలకుంట్ల గ్రామంలోని ఈశ్వస్వామి తిరునాలలో భాగంగా మూడవరోజు సోమవారం రోజున పార్వతీ సమేత ఈశ్వరస్వామివార్ల రథోత్సవం కమనీయంగా జరిగింది. గ్రామ పురవీధుల వెంట ఎంతో వైభవోపేతంగ రథోత్స కార్యక్రమం కొనసాగింది. ముందుగా గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో కలసి ఆలయ పురోహితులు లాల్ బహదూర్ శాస్త్రి ఉత్సవమూర్తులైన శివపార్వతుల విగ్రహాలకు విశేష పూజా కార్యక్రమాలు చేశారు. రథాన్ని పూలమాలలు, విద్యుదీపాలతో అలంకరించారు. కుంకుమార్చన.. పుష్పార్చన, తదితర విశేషపూజలు చేశారు. ఉత్సవమూర్తులను రథంలో వేయించింపజేసి శాస్త్రంగా.. విశేష పూజలు చేసి రథోత్సవాన్ని ముందుకు సాగించారు. ఆలయ ఆవరణనుంచి రథాన్ని చిన్నా, పెద్ద, యువకులు, మధ్య వయస్సు వారు రథాన్ని భక్తితో లాగుతూ తమ కోరికలను తీర్చాలని మొక్కుకున్నారు. రథోత్సవం భజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు, డప్పునాధాల నడుమ పురవీధుల వెంట రథోత్సవం. కన్నుల పండుగగా అంగరంగవైభవంగా చేశారు. మహిళలు రథంలోని శివపార్వతుల ఉత్పమూర్తులకు భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరం సమర్పించి పురోహితులచే విశేషపూజలు చేయించుకున్నారు. పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు ఇస్తూ రథోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. రథోత్సవం ముందు యువతి యువకులు నాట్యాలు, డ్యాన్సులు చేస్తూ భక్తిపారవస్యంతో పులకించి పోయారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని కన్నూలారా చూసేందుకు మండలంలోని వివిధగ్రామాలనుంచి ఇతర ప్రాంతాలనుంచి ఆశేషంగా భక్తులు పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు. రెండుగంటల మేర శివనామస్మరణతో ఊరంత మార్మోగిపోయింది.

# విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 05-04-2025) న జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలి.నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




# వేతనదారుల అవస్థలు

**మైలవరం పల్లె వెలుగుపతినిధి మే 12**

**కూలీలకు వసతులు కరువు**
**కొన ఊపిరితో ఉపాధి హామీ**
**40 డిగ్రీలకుపైగా పెరిగిన ఉష్ణోగ్రతలు**
**అనారోగ్యం పాలవుతున్న వేతనదారులు**
**వేసవిలో అదనపు వేతనాల అభ్యర్ధన**
**కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు**
**అయినా కనకరించని అధికారగణంలి**
**పథకం అమలు తీరుపై విమర్శల వెల్లువ**

భానుడు భగ్గుమంటున్నాడు జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రత, వడగాల్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 40 డిగ్రీల ఉషో?గ్రత దాటేసింది. వేసవివేళ.. కనీస సౌకర్యాలు లేక ఉపాధిహామీ వేతనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత 40 డిగ్రీలకుపైగా పెరగడంతో కొంతమంది వడదెబ్బకు గురై అనారోగ్యంపాలవుతున్నారు. పనులు చేసే చోట్ల టెంట్లు కానీ, తాగునీటి సదుపాయం కానీ లేదని వాపోతున్నారు. కుప్పకూలి పడిపోయినా.. ప్రాథమిక వైద్యం అందించేందుకు ప్రథమ చికిత్స కిట్లు లేవని పేర్కొంటున్నారు. చట్టం ప్రకారం వేసవిలో ఉపాధి కూలీలకు పని చేసే చోట కనీస వసతులు కల్పించాలి. ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. ఎండలో పనులు చేసేవారు కాసేపు సేద తీరడానికి టెంట్లు ఏర్పాటుచేయాలి. కూలీలకు మజ్జిగ, మంచినీరు అందించాలి. కానీ ఇవేవీ లేవు. గత కొద్ది రోజులుగా చర్యలు తీసుకోవడంలేదు. పనులు చేసే ప్రాంతంలో పసిపిల్లల సంరక్షణకు ఏర్పాట్లు, త్రాగు నీటి వసతి, సేద తీరేందుకు నీడ కల్పించాలి. నివాసానికి 5.కి.మీ. పరిధిలో పని చూయించాలి. పని పూర్తయిన వారం రోజుల్లో కూలి చెల్లింపు జరగాలి. వాస్తవాలు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. చెల్లింపుల్లో నెలల తరబడి అలస్యమైనా సందరాలేన్నో ఉన్నాయి. ఈ విపరీత జాప్యం వల్ల కూలీలకు ఈ పనుల పట్ల ఆసక్తి తగ్గిందని పరిశీలకులు అంటున్నారు. 15 రోజుల్లో పని చూయించని పక్షంలో భ ృతి చెల్లించిన దాఖలాలు అస్సలే లేవు. మరోవైపు ఈ పనుల నిర్వహణ, ఫలితాలపట్ల విమర్శలు కూడా ఉన్నాయి.

**ఇదీ పరిస్థితి** కడప జిల్లా మైలవరం మండలం లొ ఉపాధిహామీ పథకం కింద 6,000 జాబ్ కార్డులు ఉండగా..8500 మంది వేతన దారులు ఉన్నారు. ప్రస్తుతం 5,500 మంది వేతనదారులు పనులకు వెళ్తున్నారు. ఉదయం 6 గంటల నుంటే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వేతనదారులు అవస్థలు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసే చోట టెంట్లు ఏర్పాటు చేసేవారు. ప్రథమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటి ఊసేలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా వీటి ఏర్పాటుపై ద ృష్టి సారించడం లేదని వేతనదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.



**అదనపు వేతనం లేదు** గతంలో వేసవిలో ఉపాధి హామీ కూలీలకు అదనపు వేతనం ఇచ్చేవారు. వేసవిలో పనులు చేయడం కష్టమనే ఉద్దేశంతో మార్చిలో 20 శాతం, ఏప్రిల్, మే నెలలో 30శాతం అదనంగా డబ్బులు ఇచ్చేవారు. అలాగే పరికరాలకు సంబంధించి ఒక్కో వేతనదారుడికి రోజుకు తాగునీటి కోసం, గునపానికి రూ.10, తట్టకు రూ.3 చొప్పున చెల్లించేవారు. 20 మంది వేతనదారులు నెలకు రూ. 1000 చొప్పున మజ్జిగ కోసం డబ్బులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఇవేవీ లేవని వేతనదారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి కనీస: సౌకర్యాలు కల్పించాలని, అదనపు వేతనాలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**మెడికల్ కిట్లు లేవు** ఉపాధి కూలీలకు అనారోగ్య సమస్యలు తలెత్తినా, వడదెబ్బ తగిలినా ఉపయోగించడానికి అధికారులు మెడికల్ కిట్లు ఇవ్వాలి. ఎండ తీవ్రత పెరుగుతున్నందు వల్ల అనేక మంది అస్వస్థతను గురై సొమ్మసిల్లిపడిపోతున్నారు. కానీ పని ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కిట్లు కూడా లేవు.. కూలీలకు మజ్జిగ, మంచి నీరు ఏర్పాటు చేయ 'పోవడంతో కూలీలు ఇంటి నుంచే బాటిళ్లతో నీరు తీసుకెళ్తున్నారు. ఆ నీరు అయిపోతె దాహంతో ఇబ్బందిపడాల్సి వస్తోందని వేతనదారులు వాపోతున్నారు.

**అమలుకాని మార్గదర్శకాలు** ప్రపంచంలో అతిపెద్ద ప్రజా పనుల కార్యక్రమంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్జిఏ) పేరొందింది. కరోనా విజ ృంభణ తరవాత పనులు లేక అల్లాడిపోయిన ఎందరో కూలీలకు అది జీవనాధారమైంది. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపి, వలసలను అరికట్టేందుకు ఉద్దేశించిన మేలిమి పథకమిది. దేశాభివ ృద్ధికి అది ఎంతగానో ఉపయోగపడుతోందని అనేక అధ్యయనాలు రుజువు చేశాయి. కోట్లాది గ్రామీణ పేదలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రాజ్యాంగంలోని ఆర్జికల్ 11 ప్రకారం పౌరులకు పని చేసే హక్కుకు అనుగుణంగా పనిని కూడా ప్రభుత్వం కల్పించాలి. పని కల్పనను చట్టబద్ధం చేస్తూ 2005లో ఆనాటి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం గ్రామీణ కూలికి ఏడాదికి 100 రోజులు పని కల్పించాలి. కనీస వేతన చట్టాన్ని అనుసరించిన కూలి రేటు చెల్లించాలి. కాని జిల్లాలో పథకం మార్గదర్శకాల అమలు ఎక్కడా కన్పించడంలేదు.

**వలసల నివారణే లక్ష్యం** గ్రామాల్లో కూలి దొరకక ఇల్లు వదిలిపెట్టి గ్రామీణులు నగరాలకు వలస వెళ్లవద్దనే. జరిగే పనుల ద్వారా పల్లెల అభివ ృద్ధి కూడా సాధ్యపడుతుందనే లక్ష్యం తో ఈ ప్రచారం కొనసాగుతోంది. పనుల ఎంపిక, నిధుల నిర్వహణ అధిక శాతం గ్రామ పంచాయతీల ద్వారానే జరుగుతుంది. ఉపాధి హామీలో పని చేయాలను కొనేవారు గుర్తింపు కార్డు తీసుకోవాలి. కార్డుదారు అడిగిన 15 రోజుల్లో పని కల్పించాలి. లేని పక్షంలో కాలానికి నిరుద్యోగ భ ృతి చెల్లించాలని చట్టంలో ఉంది. స్థానిక వ ృత్తులతో పాటు వ్యవసాయానికి అనుబంధంగా గ్రామా ల్లో ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా, ఆపత్కాల బంధువుగా పని చేస్తోంది. 100 శాతం కేంద్ర నిధుల ద్వారానే ఈ పథకం దేశ వ్యాప్తంగా కొనసాగు తోంది. కాంట్రాక్టర్ లేకుండా, యంత్రాలు వాడకుండా గ్రామాల్లో నీటి సంరక్షణ, రహదారుల అభివ ృద్ధి లాంటి పనులు కేవలం శ్రమశక్తితో జరుగుతు న్నాయి. గ్రామీణ అభివ ృద్ధికి తోడ్పడే ప్రాథమిక అవసరాలను ఇది తీర్చుతుంధనవచ్చు. అయితే ఇవన్నీ అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపాల ఫలితమే తప్ప ఇందులో కూలీల తప్పు ఏమీ లేదని చెప్పవచ్చు.

**పనికి రాకపోతే బతుకు లేదు** ఎండలు మండుతున్నా.. ఉపాధి పనులు చేయకపోతే నాకు బతుకు లేదు. మూడు రోజులుగా ఎండతోపాటు వేడిగాలులు విస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి నీడ సౌకర్యం కల్పించాలి.

**ఓబులేసు వేతనదారుడు,వద్దిరాల**

**కష్టంగా ఉంది**

గతంలో పనుల వద్ద వైద్యకి ట్లతోపాటు తాగునీరు, మజ్జిగ ఇచ్చేవారు. ప్రస్తుతం అటువంటి ఏమి లేవు. పనులు చేయాలంటే కష్టంగా ఉంది.

**నాగమ్మ వేతనదారురాలు,**

# "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్:"



**కర్నూలు పల్లె వెలుగు** ...గౌరవ జి.కబర్థి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందరరేగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్యరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీమతి ఏ. సులోచన , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పాల్గొన్నారు.

# ఆటో బోల్తా యువకుడు మ ృత్రి



**మంత్రాలయం మే12 పల్లె వెలుగు (ప్రతినిధి)** నందవరం మండలానికి చెందిన కైరవాడి గ్రామానికి చెందిన గొల్ల పవన్(28 సంవత్సరాలు) తన ఆటోపై ఇనుప కడ్డిలు వేసుకొని మంత్రాలయం గ్రామంలోని డోన్ శెట్టి నిర్మాణానికి ఇనుప కడ్డీలు తెస్తుండగా ఆటో ఎడమ వైపు ఒరగటంతో ఆటోను ఒరగకుండా పట్టుకొనటం ఆపై వెంటనే ఇనుప కడ్డీలు జారి గొల్ల పవన్ తలకు బలంగా తగలటం వల్ల ఆ కడ్డీలు జారి పవన్ తలను ఢీకొనడంతో తలకు మూడు కడ్డీలు గుచ్చుకోవడంతో పవన్ అక్కడికక్కడే మరణించడం జరిగింది. దీనిపై మంత్రాలయం పోలీసులు సమాచారం సేకరించి కేసు నమోదు చేశారు. పవన్ మరణంతో ఆ అబ్బాయి తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించడం చూసిన వారు సైతం కంటనీరు పెట్టడం పలువురిని కలచివేసింది.

# రుణాల రికవరీలో రాష్టంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రధమం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంచీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** ఉన్నతి రుణాల మంజూరు, రికవరీలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రథమం ..జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఉన్నతి రుణాలు మంజూరు రూ.7.75 కోట్లు లక్ష్యం కాగా, రూ.8.32 కోట్లు రుణాలను మంజూరు చేయడమే కాకుండా రుణాల రికవరీ 99.91 శాతం సాధించినందుకు రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. లక్ష్యానికి మించి రుణాల మంజూరు, రికవరీ బాగా చేయించడానికి క ృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్ ను అభినందిస్తూ, ఉన్నతి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ టి.మురళీక ృష? కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఆర్థిక పురోభివ ృద్ధికి తోడ్పడెలా విరివిగా రుణాలను అందజేసి వారి అభ్యున్నతికి క ృషి చేయాలని ఈ సందరరేగా తెలిపారు. ఉన్నతి రుణాల మంజూరులో జిల్లా అవార్డును సాధించడానికి తోడ్పాటును అందించిన ఎపిఎంలు, సీసీలు, వివోఏ లు, ప్రాజెక్ట్ సిబ్బంది అందర్నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందరరేలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ఐదు మంది తమ సమస్యలు తెలుపగా, 23 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ పార్క్ వెనుక ప్రాంతంలో చెత్త వాహనం సక్రమంగా వచ్చేలా చూడాలని, పూల మార్కెట్, సున్నపు వీధిలో ఆక్రమణలు తొలగించాలని, రాజీవ్ నగర్ లోని మసీదు వద్ద నీటి వసతి కల్పించి, మొక్కలు నాటించాలని, చేపల మార్కెట్ వద్ద శుభ్రంగా ఉంచాలని, కొంకచెన్నాయ గుంటలో అక్రమంగా వేసిన యు డి ఎస్ తొలగించాలని, వరదరాజ నగర్ పాచిగుంట వద్ద సక్రమంగా నీరు రావడం లేదని, గతంలో ఇంటికోసం డబ్బులు కట్టామని ఇళ్ళైనా, డబ్బులు ఇప్పించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.



# జిల్లా రెడ్ క్రాస్ సేవలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు...



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా సోమవారం పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా అధికారులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, మాట్లాడుతూ జిల్లాలో 2024 - 25 సంవత్సరంలో రూ.36 లక్షలు వివిధ శాఖలు సభ్యత్వ రుసుము ద్వారా అందజేయడం జరిగిందని, వినూత్నంగా ప్రభుత్వ శాఖలచే రక్తదాన శిబిరాలు ఏర్పాటు, రూ.3 కోట్లతో బ్లడ్ బ్యాంక్, డేకేర్ తలసేమియా సెంటర్ ఏర్పాటు తదితర రెడ్ క్రాస్ సేవలలో పాలుపంచుకున్నందుకు జిల్లా గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ ముందుండి నడిపించిన మన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందనీయులన్నారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో జిల్లా రెడ్ క్రాస్ కు సేవలందిస్తున్న జిల్లా, డివిజన్, మండల అధికారులు, రెడ్ క్రాస్ సభ్యుల సమిష్టి కృషితో జిల్లాకు గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందని, ఇది వారందరి విజయం అన్నారు. అత్యధిక రెడ్ క్రాస్ సభ్యత్వం రుసుము డిఆర్డిఏ రూ.5,22,531, జిల్లా గ్రామపంచాయతీ రూ.4,26,250, భీమవరం తహసిల్దార్ రూ.2,71500, పరిశ్రమల శాఖ రూ.2,41,000, తాడేపల్లిగూడెం తహసిల్దార్ రూ.2,00,100 వసూలు చేసినందుకు ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. వీరితోపాటు 37 శాఖలు రెండు లక్షల రూపాయలు లోపు సభ్యత్వ రుసుమును వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఏ జిల్లాలో లేని విధంగా వినూత్నంగా ప్రతి శాఖచే ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారం రెండు బ్లడ్ బ్యాంక్ క్యాంపులను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ప్రమాదాలు, గర్భిణీ స్త్రీలు, తలసేమియా బాధితుల అవసరాల కోసం ప్రతి ఏడాది 25వేల యూనిట్లు రక్తం అవసరం కాగా 19 వేల యూనిట్లు మాత్రమే సిద్ధం చేయగలిగామన్నారు. ప్రతినెల 3 వేల యూనిట్లు నుండి



6 వేల యూనిట్ల రక్త సేకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సంభవించిన వరదలు సమయంలో రెడ్ క్రాస్, సత్య సాయి సేవలు ప్రశంసించ దగినవన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా, డివిజన్, మండల అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, ఐసీడీఎస్ పిడి బి సుజాత రాణి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతా బాయి, డిఇఓ ఇ.నారాయణ, ఏపీసి శ్యాంసుందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# రుణాల రికవరీలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రథమం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరంచీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** ఉన్నతి రుణాల మంజూరు, రికవరీలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రథమం ..జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఉన్నతి రుణాలు మంజూరు రూ.7.75 కోట్లు లక్ష్యం కాగా, రూ.8.32 కోట్లు రుణాలను మంజూరు చేయడమే కాకుండా రుణాల రికవరీ 99.91 శాతం సాధించినందుకు రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. లక్ష్యానికి మించి రుణాల మంజూరు, రికవరీ బాగా చేయించడానికి కృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్ ను అభినందిస్తూ, ఉన్నతి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ టి.మురళీకృష? కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడెలా విరివిగా రుణాలను అందజేసి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నతి రుణాల మంజూరులో జిల్లా అవార్డును సాధించడానికి తోడ్పాటును అందించిన ఎపిఎంలు, సీసీలు, వివోఏ లు, ప్రాజెక్ట్ సిబ్బంది అందర్నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

# గ్రామ వార్డ్ సచివాలయాల ఈ గవర్నన్స్ వాట్సాప్ సేవలకు విస్తృత ప్రచారం కల్పించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరోమే 12, పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వ ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలకు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖ ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలు విస్తృత అవగాహనకు రూపొందించిన మనమిత్ర స్టాండిలను సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ గవర్నన్స్ వాట్సప్ సేవలు అంటే ఏమిటి, ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చు, ప్రయోజనాలేంటి, తదితర విషయాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా గ్రామ,వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి ని ఆదేశించారు. జిల్లాలోని 535 గ్రామ, వార్డు సచివాలయాలకు, ఎంపీడీవో కార్యాలయాలకు, మున్సిపాలిటీలకు "మనమిత్ర" స్టాండిలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించేలా "మనమిత్ర" స్టాండిలను ప్రదర్శించాలని ఆదేశించారు. మనమిత్ర స్టాండ్లను జిల్లాలోని అన్ని ప్రభుత్వ జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై. దోసి రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఏ.వీ అప్పారావు




## సైనికులకు దేవ బలం చేకూరాలని షష‘ షణ్ముఖ క్షేత్రాలలో పూజలు నిర్వహించేందుకు వెళ్లిన జనసేన నాయకులు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 12** డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పాకిస్తాన్ పై భారత్ యుద్ధం చేస్తున్న సైనికులకు దైవబలం అనుగ్రహించాలని వీరమరణం పొందిన సైనికులకు ఆత్మ శాంతి కలగాలని షష్ట షణ్ముఖ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించలని పిలుపు ఇవ్వడంతో జిల్లా సీనియర్ నాయకులు గడేకుల రమణ తో పాటు ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ సారాధ్యంలో షష‘ షణ్ముఖ మందిరాల్లో ఒకటైన మధురై జిల్లా గల పలమధిర చోళయ్ దేవాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించడానికి సుమారు వంద మందితో ఉమ్మడి కడప జిల్లా నుండి వాహనాలు బయలుదేరాయి. జనసేన నాయకులు సిద్ధా, ఉంగరాల విజయ్, రాము, గోపి శేషు వినయ్ తదితరులు బయలుదేరారు

## ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నర్సుల వాకథాన్



**హైదరాబాద్ పల్లె వెలుగు**.....వైద్య చికిత్సలు అందించే విషయంలో నర్సుల పాత్ర ఎనలేనిది. వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా.. "మనం కలిసి నయం చేద్దాం" అనే థీమ్‌తో నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నర్సుల వాకథాన్ నిర్వహించారు. అంతర్జాతీయ నర్సింగ్ డేను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణం నుంచి అమీర్ పేట వరకు జరిగిన ఈ వాకథాన్‌లో ఆస్పత్రికి చెందిన 60 మందికి పైగా నర్సులు పాల్గొన్నారు. "ఒక్క సాధికార నర్సు.. వందలకొద్దీ ఆరోగ్యవంతమైన జీవితాలు" అనే థీమ్‌తో ఈ వాకథాన్ జరిగింది. వైద్యరంగ నిపుణులు, పేషెంట్లు, సాధారణ ప్రజలు అందరూ ఈ కార్యక్రమం చూసి నర్సులపాత్ర గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ లిండమోల్ జాయ్ మాట్లాడుతూ, "పేషెంట్లు ఆస్పత్రిలో ఉన్నంతసేపూ, ముఖ్యంగా ఐసీయూ లాంటిచోట్ల నర్సులు వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారు. పేషెంట్లకు ఎన్నో సేవలు చేస్తారు. ఆస్పత్రిలో మొట్టమొదట స్పందించేది, చిట్టచివరగా వెళ్లేది నర్సులే. రోగి కోలుకోవడంలో వీరి పాత్ర చాలానే ఉంటుంది. రోజంతా శ్రమిస్తూ, అపారమైన నిబద్ధత కనబరిచే నర్సుల సేవలను గుర్తించడంతో పాటు.. ప్రజలకు ఈ అంశంపై తగిన అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ వాకథాన్ నిర్వహించాం" అని తెలిపారు.

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కి మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వానం

**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు** ):పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ని వారి నివాసంలో కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు సురేష్ శర్మ, మరియు ఆలయ ఈవో రామకృష? మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి రాజగోపురం పున:కలశ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సురేష్ శర్మ, ఈవో రామకృష? పలువురు పాల్గొన్నారు.



## కోసిగిలో కోసిగియ్య జాతర సందర్భంగా అన్నదానం చేసిన హరికృపా కమిటీ సభ్యులు



**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** కర్నూలు జిల్లా కోసిగిలో కోసిగయ్య స్వామి గా పిలువబడే శ్రీ అంజినేయస్వామికి హరి కృపా కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.... శ్రీ కోసిగయ్య జాతర సందర్భంగా రథోత్సవానికి గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.... అనంతరం తేరు బజార్ మైదానంలో ఉన్న శ్రీ అంజినేయస్వామి విగ్రహం వరకు ర్యాలీగా గ్రామ పెద్దలతో కలిసి జై శ్రీరాం అంటూ శ్రీ అంజినేయస్వామి నామస్మరణలతో బయలుదేరారు.... అనంతరం శ్రీ అంజినేయస్వామి విగ్రహంకు పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.... అనంతరం గ్రామ పెద్దలకు హరి కృపా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు.... ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు హరికృపా కమిటీ సభ్యులు అన్నదానము చేశారు... ఈ కార్యక్రమంలో పెద్దలు నాడిగేని నరసింహులు, ముత్తురెడ్డి, అయ్యన్న, మురళి దొర, నాడిగేని తాయన్న, తోవి రామకృష?, హొళగుంద కోసిగయ్య తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు......

## ఉండవల్లిలోని నివాసంలో నారా లోకేష్ గారిని కలిసిన డా.జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ఉండవల్లి పల్లె వెలుగు ప్రతినిధి మే 12** గత ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగింది ప్రొద్దుటూరులో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు త్వరలో కడపలో జరగనున్న మహానాడు పై చర్చించడం జరిగింది ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం కమనీయం.



**పల్లె వెలుగు గడివేముల.** రిపోర్టర్ రాజేష్,నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేములలో శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ వేడుకలు గ్రామ పెద్దలు ప్రముఖులు ప్రజలు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలతొ వేద పండితుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిగినది.అత్యంత వైభవంగా కళ్యాణ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అందరి జీవితాలూ మంగళకరంగా ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో గ్రామం మరియు ప్రజలందరూ అభివృద్ధి సాధించాలని ప్రధాన అర్చకులు శ్రీకాంత్ ఆశీర్వచనాలు అందించారు. వేద పండితుల ఆశీర్వచనాలు మంత్రోఛ్ఛరణలు కళాకారుల నృత్య ప్రదర్శనలు ధూప దీప నైవేద్య హొమాలు కళ్యాణ వేడుకల సందర్భంగా గడివేముల గ్రామం ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లినట్లు ఉండాలని మిద పండితులు తెలిపారు. అదేవిధంగా కళ్యాణం అనంతరము గ్రామ ప్రజలందరికీ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి రామలింగారెడ్డి మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఈ కళ్యాణమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అను తేడా లేకుండా భారీ ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకున్న యాదవ కార్పొరేషన్ చైర్మన్

**మర్రిపాడు మే 12 పల్లె వెలుగు :** ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ చుంచులూరు గ్రామంలో వెలసివున్న మహిమాన్వితమైన శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని,చుంచులూరు గ్రామంలో మాత్రమే వెలసి ఉన్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందనీ,అమ్మవారి దర్శనంతో తమ జన్మ ధన్యమైనదని అన్నారు.వారికి దేవస్థాన ప్రధాన అర్చకులు సామవేద శిరోమణి మురళి కృష?మాచార్యులు,దేవస్థాన కమిటీ సభ్యులు ఇరుకుమారి మురళి,జొన్నా సత్యనారాయణ దేవస్థానం యొక్క ప్రశస్తిని,ప్రాముఖ్యతను వివరించారు.



# నాటుసారా తయారీని విడిచిపెట్టిన వారిజీవితాల్లో నవోదయం..

## ప్రత్యమ్నాయ ఉపాధికల్పనకు చర్యలు..
## వారంరోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలి..
## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే,12: పల్లె వెలుగు** నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర?ంగా స్వస్తిపలికిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచిపెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ, వ్యవసాయ, ఉధ్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, సెట్ వెల్, స్కిల్ డెవలప్ మెంట్, జిల్లా పరిశ్రమల శాఖ, బి.సి. కార్పోరేషన్, తదితర శాఖల అధికారులు ఎక్సైజ్ అధికారులతో చర్చించి వారంలోగా తుది జాబితా తయారుచేసి నాటుసారా తయారీకి స్వస్తిపలికిన కుటుంబాలకు జీవనోపాధి మార్గం చూపించాలని ఆదేశించారు. ఆకుటుంబాల అందరిని సమావేశ పరిచి వారు ఏ ఉపాధిమార్గం ఎంచుకున్నారో జాబితా రూపొందించాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి వారికి రుణాలు ఇప్పించేందుకు ఎల్డిఎమ్ తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీదారులలో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురావాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర?యించిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, లైజన్ ఆఫీసర్ షేక్ రమేష్, పలువురు ఎక్సైజ్ సిఐలు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఆటోలో నుంచి జారిపడి వ్యక్తి మృతి...



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం అబ్దుల్లాపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మ ృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు శేఖర్ కుమారుడు షాబోలు వంశీ(20) రేగడ గూడూరు గ్రామం నుంచి వెలుగోడుకు ఆటోలో వెనుక వైపు కూర్చొని వస్తుండగా అబ్దుల్లాపురం గ్రామ సమీపంలో ఆటో నుంచి జారిపడి తలకు బలమైన గాయాలు అయిఅక్కడికక్కడే మ ృతి చెందాడు. మ ృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఫలితాలు విడుదల



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) మే 12 :** కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండలం యామి గాని పల్లిలో ఉన్న ద్రవిడ విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేషన్ పరీక్ష ఫలితాలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్ష ఫలితాలు సోమవారం ఆన్ లైన్ విడుదల చేశామని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య దొరసామి తెలిపారు. పరీక్ష ఫలితాలు వెబ్ సైట్ లో చూడాలని విద్యార్థులకు సూచించారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ అంకాల పరమేశ్వరి దేవి 12వ వార్షికోత్సవ వేడుకలు



**మహానంది మే 12 )పల్లె వెలుగు ):-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి 12వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ అర్చకులు ఆర్.రఘుకుమార్ శర్మ, శంకరయ్యలు శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి విశేష అభిషేకాలు,అలంకార పూజ,హారతి పూజ,చండీ హోమం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ పొలిమేర రెడ్డి కుటుంబ సభ్యులు,ఉల్లి మధు,మధుమణి,బాలిశెట్టి క ృష?,శిరీష దంపతులు,తోట కవిత,కనుమర్లపూడి రామక ృష?డు, యర్రగుంట్ల బాలయ్య,లక్కాకుల నారాయణ,బాలచంద్రుడు, కోటేష్,పిన్న క ృష?,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.





### ఏఐటియుసి సిఐటియు కార్మిక సంఘాలు పిలుపు

**కొలిమిగుండ్ల పల్లె వెలుగు ప్రతినిధి:-** కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామంలోని శ్రీ లలితా సుందర ఈశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహించినటువంటి కార్మికుల యొక్క ఐక్యత, కార్మికులకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి ఈరోజు మాట్లాడడం జరిగినది.వివరాల్లోకి వెళితే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు

కనీస వేతనం 26,000 రూపాయలు

ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలి

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలి

కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం ఈనెల నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని అలాగే 16 17 తేదీల్లో స్కూటర్ ఆటో ర్యాలీలు పాదయాత్రలు

20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం కోసం నంద్యాల జిల్లాలో అన్ని మండల నియోజకవర్గ కేంద్రాల్లో కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగులు విధులు బహిష్కరించి భారీగా ప్రదర్శనలు సమ్మెను ఉధ ృతంగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా సెక్రెటరీ సుంకయ్య, బనగానపల్లె సెక్రటరీ కుళాయి స్వామి, కొలిమిగుండ్ల ఏఐటియుసి సెక్రటరీ వడ్డే మహేష్, ఏ డ్యూ సి ఆటో యూనియన్ సెక్రెటరీ కంబగిరి, శ్రీరంగ, కిషోర్, గుర్రప్ప, రామయ్య, ఇంకా ఆటో యూనియన్ సోదరులు, ఆశ వర్కర్ జిల్లా సెక్రెటరీ లక్ష్మీదేవి, బయమ్మ, ఇంకా తదితర కార్మికులు పాల్గొనడం జరిగినది.

## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది మే 12 పల్లె వెలుగు):-** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి సోమవారం పౌర?మి సందరరేగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి,ఆలయ వేద పండితులు,అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాల నడుమ పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి సేవలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,లక్కబోయిన ప్రసాద్ ,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## పిఎం సూర్య ఘర్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం జేయండి

### -గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి
### -ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచండి
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు ):**ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు మండలాల వారీగా అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవవారం కలెక్టర్ ఛాంబర్ నుండి పిఎం సూర్య ఘర్, హౌసింగ్, ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం క్రింద కేటాయించిన లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 1,10,348 వినియోగదారులు నమోదు కాగా 87,862 దరఖాస్తులు అర్హత పొందాయని మిగిలిన దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేసేలా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, ఎఈలు చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ ఫలకలు అమర్చే వెండర్ పేరు, ఫోన్ నెంబరు వివరాలను స్పెషల్ ఆఫీసర్లకు అందజేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ శాతం పురోగతి సాధించిన బనగానపల్లె, రుద్రవరం, సిరివెళ్ల, బండి ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కోవెలకుంట్ల, సంజామల, ఔకు, బేతంచర్ల, ప్యాపిలి మండలాల ఎఈలను కలెక్టర్ అందుకు గల కారణాలు అడిగి తెలుసుకుంటూ మండలాల వారిగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ ృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గ ృహాల లక్ష్యాన్ని ఇళ్ల నిర్మాణాలను మే 31వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజనీర్లు ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు.



కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2857 ఇళ్లు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలని సూచించారు. రూఫ్ స్థాయిలో ఉన్న 1804, రూఫ్ కాస్ట్ లో వున్న 592 గ ృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. గ ృహ నిర్మాణాల ప్రకటిపై ప్రతివారం సమీక్షిస్తానని వారం వారం ప్రగతి కనపడేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలు ఇచ్చే అంశాన్ని లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచండి.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు పనిదినాలు తప్పనిసరిగా కల్పించి ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచాలని సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా సోక్ పిట్స్, పశువుల షేడ్స్, పశువుల నీటి తొట్ల నిర్మాణ ప్రగతి ఆశించిన రీతిలో లేదని కేటాయించిన లక్ష్యం పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాల్లో ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటు 250 రూపాయలు రావడం లేదని యావరేజ్ రేటు గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## మల్లెందొడ్డప్ప స్వామి పల్లకి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు



**సి.బెళగల్ పల్లె వెలుగు ):మే 12** సి.బెళగల్ మండలం గొల్లల దొడ్డి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ భీర లింగేశ్వర మల్లెందొడ్డప్ప స్వామి దేవర ఉత్సవాలలో భాగంగా సోమవారం పల్లకి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం తుంగభద్ర నది నుంచి పల్లకి ఊరేగింపు కార్యక్రమం గ్రామంలోకి ప్రవేశించడంతో గ్రామస్తులు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా స్వామివారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించి, ఆలయంలోకి చేర్చారు. దేవరోత్సవాల్లో భాగంగా భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని గ్రామ పెద్దలు తెలిపారు.

## అవినీతి ..మోసం, దుర్మార్గపు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం

### -ఎమ్మెల్సీ ఇసాక్ బాష

**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు):**రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యకాండ, అవినీతి, మోసం, దుర్మార్గపు చర్యలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వారి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఎమ్మెల్సీ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఆధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్సీ ఇసాకా బాష మాట్లాడుతూ....రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా సంవత్సర కాలం అయ్యిందని, అయితే వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, హామీలను, సూపర్ ససిక్స్ పథకాలను ప్రక్కకు పెట్టి దౌర్జన్యాలు, దుర్మార్గాలకు తెరతీశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఇటీవల మాజీ మంత్రి విడుదల రజనిపై సీఐ సుబ్బరాయుడు చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మాజీ మంత్రి అని కనీస గౌరవం లేకుండా మహిళ అనే మర్యాధలేకుండా దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్యలన్నారు. అలాగే కల్పన అనే దళిత మహిళలను తెల్లవారు జామున ఆరెస్ట్ చేసి, కోర్టులకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ఇటువంటి కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల ముందు ఎండగట్టే చర్యలు చేపడతామని, ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, నంద్యాల వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి అనిల్ అమ ృతరాజ్,మాజీ ఎపిస్పీడీసీల్ డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, కౌన్సిలర్ క ృష? మోహన్, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, సాయిరాం రెడ్డి, రహంతుల్లా, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్. తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఈసి



**సి బెలగల్ (పల్లె వెలుగు) మే 12** గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈసీ తెలిపారు సి బెలగల్ మండలం కంబదహాళ్లోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తనిఖీ చేసిన ఈసీ రంగస్వామి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించి వలసలు తగ్గించేందుకు మరియు మౌలిక వసంతం కల్పించేందుకు సహాయపడుతుంది అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఒక కేంద్ర పథకం ఇది గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు వేతన ఉపాధిని అందిస్తుంది అని తెలియజేశారు నైపుణ్యం లేని చేతి పని చేయడానికి స్వఛరేదంగా ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో కనీసం వంద రోజుల వేతన ఉపాధిని అందిస్తుందని తెలియజేశారు కాబట్టి ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# ఎన్ కొత్తపల్లెలో వైభవంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు






## -స్వామి.. అమ్మవార్లకు నూతన వస్త్రాలు అందజేసిన ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి దంపతులు

**నంద్యాల (ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు): ):**నంద్యాల మండలం ఎన్ కొత్తపల్లె గ్రామంలో వెలసిన భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం ఆలయంలో తాతిరెడ్డి తులసిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో రుత్వికులు ఫణీంద్ర చార్యుల బృందం గణపతి పూజతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. వేద మంత్రోచ్ఛారేణ, ఆగమ శాస్త్ర నియమ, నిబంధనలు అనుసరించి పూజలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి దంపతులతో పాటు.. గ్రామానికి చెందిన పలువురు దంపతులు సతీసమేతంగా పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రుత్వికులు ఫణీంద్ర చార్యులు వార్షికోత్సవ వేడుకలు భాగంగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ విశిష్టతను భక్తులకు వివరించారు. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో కంకణధారణ చేసుకున్న భక్తులు ఆచరించాల్సిన నియమాలను ఆయన వివరించారు. ప్రత్యేక పూజల అనంతరం.. తులసి రెడ్డి దంపతులు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, అమ్మవారికి, రామాలయంలో వెలసిన సీతా రాముల వారికి నూతన వస్త్రాలను అందజేశారు.గ్రామంలోని ఆలయాలకు ఈ వార్షికోత్సవ వేడుకలు ఎంతో శోభను తెచ్చిపెట్టాయని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మొదటి రోజు జరిగిన వార్షికోత్సవ వేడుకలకు భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో కొత్తపల్లె గ్రామ వీధులన్నీ భక్తులతో కిటకిటలాడాయి.మరో వైపు గ్రామంలో అత్యంత వైభవంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.నంద్యాల డీఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను ఆరా పరిశీలించారు. రూరల్ సిఐ ఈశ్వరయ్య, ఎస్ ఐ లకు డీఎస్పీ పలు సూచనలు చేశారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ రూరల్ పోలీసులను ఆదేశించారు.

# ఘనంగా అన్నమయ్య స్వామి జయంతి



**నంద్యాల (ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు):**:ప్రముఖ వాగ్గేయ కారుడు, పద కవితా పితా మహుడు శ్రీ అన్నమయ్య స్వామి జయంతి సందరరేగా శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో, పాలక వర్గం వారు, శ్రీ భక్తాంజనేయ భజన మండలి వారు, ఆర్కెస్ట్రా ప్రభాకర్, ఇతర భక్తులు శ్రీ ప్రహ్లాద స్వామి వారి నేతృత్వంలో సంజీవ నగర్, శ్రీనివాస నగర్ పురవీధులలో శ్రీ అన్నమయ్య స్వామి నగర సంకీర్తన కార్యక్రమం కనుల విందుగా జరిగింది.ప్రాతః కాలం లో మన ప్రాంగణంలో వెలసిన శ్రీ అన్నమయ్య స్వామి ఆలయంలో స్వామి వారికి పంచామృత విధాన అభిషేకం, విశేష అర్చనలు, మహా మంగళ హారతులు సమర్పించి తదుపరి తీర్థ ప్రసాదాలు అందజేశారు.నగర సంకీర్తన తరువాత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వివిధ భజన బృందం వారు శ్రీ అన్నమయ్య స్వామి వారి సంకీర్తనలు భక్తి శ్రద్ధలతో ఆలపించారు.



# 3500 ఎకరాల భూములను భారత్ సింధూర్ పారిశ్రామిక వాడ గా నామకరణం చేయండి



## -నంద్యాల జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే లబ్బి విజ్ఞప్తి

**నంద్యాల (ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు): ):**నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలంలో ఉన్న 3500 ఎకరాలకు భారత్ సింధూర్ పారిశ్రామిక వాడగా నామకరణం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామీ విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో లబ్బి వెంకట స్వామి విజ్ఞాపన పత్రం లో కోరారు.తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో 2010 లో పై పాలెం, కలమందలపాడు గ్రామాల్లల్లో సుమారు 4000 ఎకరాల భూములను సర్వే చేయించి ఏపీఐఐసికి అధికారికంగా కేటాయించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు.కొన్ని పనులకు పోగా నేడు

3500 ఎకరాలు భూములు మిగిలి ఉన్నాయని, వీటిని ఏపీఐఐసి ద్వారా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, బిసి యువతి, యువకులకు పారిశ్రామిక వేత్తలుగా రాణించేలా శిక్షణ ఇచ్చి రోస్టర్ పద్ధతిలో భూములను కేటాయించాలని కోరారు.

ఈ పద్ధతి ద్వారా నిరుద్యోగ సమస్యను కూడా నిర్మూలించ వచ్చని సూచించారు. ఈ పారిశ్రామిక వాడకు సమీపంలోనే విమాన శ్రయం ఉందని, రెండు జాతీయ రాహదారులు ఉన్నాయని వివరించారు.కలమందలపాడు చెరువుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్ ద్వారా సాగునీరు నింపండి.అదే విధంగా మిడుతూరు

మండలం కలమందల పాడు చెరువుకు హంద్రీ నీవా సుజల స్రవంతి కెనాల్ నీటిని నింపాలని కోరారు. ఈ చెరువు ద్వారా మిడుతూరు, జూపాడు బంగ్లా మండలాలకు చెందిన ఇరవై వేల ఎకరాల భూములకు సాగు నీరు అందుతుందని వివరించారు. వీటిని పరిశీలిస్తామని కలెక్టర్ మాజీ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# రైతులు కడుపు కొడుతున్న పట్టించుకోని అధికారులు ఈఈ పై చర్యలు చేపట్టాలి



**నంద్యాల ప్రతినిధి. మే 12 . పల్లె వెలుగు): ):**నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఎ.ఎం.పి.ఎల్. ఫ్యాక్టరీల యాజమాన్యంతో కుమ్ముక్కై 400 మంది రైతులు కడుపు కొడుతున్న పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. తెలిపారు.ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల వద్ద ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలు. ఏ ఎం పి ఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల నుండి వస్తున్న కాలుష్యం ఫ్యాక్టరీ పరిసరాలు ఉన్న వందలాది మంది రైతులు పొలాలలో అనేక రకాల పండ్ల తోటలు వేసుకుని జీవిస్తున్నారని సిమెట్రీ ఫ్యాక్టరీలో వస్తున్న పొల్యూషన్ వల్ల పంట దిగుబడి రాక కోట్ల రూపాయలు రైతుల నష్టపోతున్నారని ఆవేదనగా తెలిపారు.జిల్లా పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి గారికి స్థానిక రైతులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫ్యాక్టరీ యజమాన్యంతో కుమ్మక్కయి లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని అన్నదాత వైపు మాట్లాడకుండా ఫ్యాక్టరీల యాజమాన్యం వైపు మోకాలు వడ్డడం దుర్మార్గమని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినా గాని ఈఈ దుర్మార్గమైన చర్యల వల్ల ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడం బాధాకరమని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కొలిమిగుండ్ల మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించవలసి వస్తుందని పై నాయకులు తెలిపారు.

# సదరన్ క్యాంపు లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో మే 12, పల్లె వెలుగు):** దివ్యాంగుల పెన్షన్లు పొందుతున్న వారికి నిర్వహిస్తున్న సదరన్ క్యాంపులలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెన్షన్ పొందుతున్న వారికి రీ వెరిఫికేషన్ సదరన్ క్యాంపుల నిర్వహణపై డి సి హెచ్ ఎస్, డి ఆర్ డి ఏ, దివ్యాంగులు శాఖ, డిఎంహెచ్ఓ, తణుకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ తో క్షుణ?ంగా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 6 వేలు, 15 వేలు పింఛన్లు పొందుతున్న దివ్యాంగులు జిల్లాలో మొత్తం 27,500 మంది ఉన్నారని, వారిలో ఇప్పటివరకు 9 వేల మందికి రీ వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ అక్టోబర్ వరకు కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో కొన్ని దివ్యాంగత్వ పరీక్షల నిర్వహణకు మిషనరీ అందుబాటులో లేనందున విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, విజయవాడ తదితర దూరం ప్రాంతాలకు రిఫర్ చేయడం జరుగుతుందని, దివ్యాంగులకు ఇది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదిగా ఉండడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంతమంది డాక్టర్లు రీవెరిఫికేషన్ సదరన్ క్యాంపుల్లో పాల్గొంటున్నారు, ఇప్పటివరకు ఎంతమందిని పరీక్షించారు, ఏ ఏ ప్రాంతాలకు సిఫారసు చేశారు, మన జిల్లాలో అందుబాటులో లేని పరికరాలు ఏంటి అనే విషయాలను చర్చించారు. తణుకులో బేరామిషన్ లేని కారణంగా వినికిడి దివ్యాంగత్వం కలిగిన వారికి పరీక్షలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, అలాగే పెరాలసిస్, మస్కులర్ డిస్ట్రోఫీ, మెంటల్ ఇల్నెస్, మెంటల్ రెట్రిడేషన్ సేవలు కూడా జిల్లాలో అందుబాటులో లేవని డిసిహెచ్ఎస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న బెరామిషన్ వినియోగించుకోవడానికి పర్మిషన్ మంజూరు చేయవలసిందిగా డిఎంహెచ్ ఓను ఆదేశించారు. అలాగే ఆడియోలజిస్ట్ సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగత్వంలో నూరాలజీ సమస్య ఎంతమంది ఉన్నారు, ఇప్పటివరకు ఏ ఏ ప్రాంతాలకు రిఫర్ చేశారు, మిగిలిన వారిని ఏ ఏ ప్రాంతాలకు పంపించాల్సి ఉంటుంది తదితర సమాచారాన్ని వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి ఆయా ప్రాంతాలకు సంబంధిత బాధితులను పంపటానికి ప్రత్యేక రవాణాతో పాటు ఒక డాక్టర్ను వారికి సహాయకంగా నియమించి పంపించడానికి చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న సదరన్ క్యాంపులు నిరీ?త సమయంలో ప్రారంభం కాకపోవడం, కొంతమంది డాక్టర్లు దివ్యాంగులను హేళనగా మాట్లాడుతున్నారని ఇప్పటికే ఫిర్యాదులు అందాయని, ఇటువంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, దివ్యాంగులతో అమర్యాదగా ప్రవర్తించినట్లు ఫిర్యాదు అందితే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల జరిగిన డి డి ఆర్ సి సమావేశంలో తణుకు నియోజవర్గం శాసనసభ్యులు సదరన్ క్యాంపుల సేవలపై ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. కొన్ని కేసులను దూర ప్రాంతాలకు రిఫర్ చేయడం వలన వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమావేశం దృష్టికి తీసుకురావడం కూడా జరిగిందని ఈ సందరరేలో కలెక్టర్ ప్రస్తావించారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రామ్ కుమార్, తణుకు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురికి జరిమానా



**సి బెళగల్ పల్లె వెలుగు): మే 13** సి బెలగల్ మండలం లో అధికారుల ఉత్తర్వుల మేరకు నిన్న మరియు మొన్న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 5 మందిని కర్నూలు కోర్టునందు హాజరు పరిచగా వారికి ఒక్కరికి 5000 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు కాబట్టి వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని వాహనదారులకు తెలియజేశామని సి.బెళగల్ ఎస్సై పరమేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు

# ప్రజలకు అవగాహనకోసమే మాక్ డ్రిల్..

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు, చీఫ్ బ్యూరో మే,12: పల్లె వెలుగు):** శత్రుదాడి జరిగినపుడు సంసిద్ధతను అంచనా వేసేందుకు ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు ఏలూరు కలెక్టరేట్, ఏలూరు రైల్వే స్టేషన్ లో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాక్ డ్రిల్ లో భాగంగా వైమానిక దాడులు జరిగితే తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రతిస్పందించాలో తెలపడంతోపాటు స్వీయరక్షణపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన పరచాలన్నారు. ముఖ్యంగా యుద్ధ సమయాల్లో సంక్షోభం తలెత్తినపుడు ప్రజలకు ప్రాణనష్టం కలుగకుండాఎవరివారు ప్రభుత్వం తెలిపిన సురక్షితమైన తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే సంక్షోభం సమయంలోకూడా మనం బైట పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఈ మాక్ డ్రిల్ లో పోలీసులు,ఫైర్ సర్వీసెస్, జిల్లా అధికార యంత్రాంగంతోపాటు అందరూ భాగస్వాములు అవ్వడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భద్రతా మాక్ డ్రిల్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫైర్ సర్వీసెస్, రెవిన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కమీషనరు, ఎన్ సిసి కో-ఆర్డినేటర్, ఏలూరు రైల్వే స్టేషన్ మాస్టర్, ఎపిఇపిడిసిఎల్, ఆర్ టిసి, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహించే సమయంలో సైరన్ మోగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆపధమిత్ర వాలంటీర్లను కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జెడ్పి సిఇఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఎస్ఈ కార్పోరేషన్ ఈడి యం. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాస్ కాపీయింగ్ నకు అవకాశం లేకుండా పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు పరీక్షల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే,12 పల్లె వెలుగు):** జిల్లాలో పదవతరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన నిర్వహణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 7707 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 40 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు మే, 19వ తేదీ నుండి 24 వతేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలలో 1004 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నారని, వీరికోసం 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటుచేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. పదవతరగతి పరీక్షల నిర్వహణకు 40 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమయించడం జరిగిందని, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు 11 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమయించడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో నిరంతరం విద్యుత్ సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. . సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. ఆర్ టి సి అధికారులు పరీక్షల సమయాలకు అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు సిసి కెమేరాల నిఘాలో ఉంటాయన్నారు. . స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డీఈఓ కే వెంకట లక్ష్మమ్మ, ఉప రవాణా కమీషనర్ కరీం, ఆర్ టిసి డిఎం బి. వాణి, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హేమావతి పంచాయతీ ప్రధాన కార్యదర్శిగా కోరేవు గోపి యాదవ్



**అమరాపురం పల్లె వెలుగు: మే 12:** పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ గ్రామ కమిటీలు భాగంగా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మరియు గొల్ల మారనపల్లి రామచంద్ర, పంచాయతీ అధ్యక్షుడు తిప్పజ్జ అద్వర్యంలో గ్రామ కమిటీ కార్యక్రమం నిర్వహించగా కొర్రేవు గ్రామానికి చెందిన గోపి యాదవ్ ను పంచాయతీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అందించిన పార్టీ అభివ ృద్ధి కార్యక్రమాలు నిబద్ధతో పార్టీ అభివ ృద్ధి కోసం ఎల్లవేళలా క ృషి చేస్తానని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఈ అవకాశం కల్పించిన మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇలా పట్టాలు: తాసిల్దార్ లక్ష్మీ నరసింహ



**అమరాపురం పల్లె వెలుగు:న్యూస్ మే 12:** మండలంలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయి గ్రామాలకు వెళ్లి పరిశీలించాలని తహసిల్దార్ లక్ష్మీనరసింహ మరియు ఎంపీడీవో రామారావు తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే పక్కా ఇళ్ల నిర్మాణానికి అన్ని గ్రామాల్లోనూ ప్రజలు చేసుకున్నారు. అలాంటి వారికి సొంత స్థలం ఉందా లేదా? ఆ గ్రామంలో ఎక్కడైనా ప్రభుత్వం స్థలం ఉంటే వాటి వివరాలను సేకరించాలని తెలిపారు. ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు కలగకుండా అర్హులైన వారికి మాత్రమే పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఆర్ ఐ ఇన్సెంటిపాల్, సీనియర్ అసిస్టెంట్ రజిత, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం ప్రదర్శన




**మహానంది మే 12 పల్లె వెలుగు:-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం రాత్రి కోలాటం ప్రదర్శన ఏర్పాటు చేశారు.శ్రీ బాల గణేష్ కోలాటం బ ృందం చిన్నారులు వివిధ భక్తి గీతాలకు కోలాటం ప్రదర్శించారు.చిన్నారుల ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.



## శ్రీ లక్ష్మి చెన్నకేశవ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు భరతనాట్య కార్యక్రమం..

**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లోని గడివేముల మండలంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు కార్యక్రమం సోమవారము మండలంలోని పెస్టిసైడ్స్ %ఁ% ఫర్టిలైజర్స్ దుకాణల యజమానులు ఆధ్వర్యంలో భరతనాట్య మండలి కార్యక్రమం గ్రామ ప్రజలకు చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఉచిత ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పార్టీలకు అతీతంగా కులమతలకు తవు లేకుండా గ్రామ ప్రజలు పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి అవాయించిన సంఘటనలు జరగకుండా గడివేముల పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.



## జొన్నల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### నాబార్డ్ జిల్లా డిడిఎం కృష్ణతేజ..



**నారాయణఖేడ్ మే/12/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం సక్కురు తాండల్లో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు నాయకులు.. జొన్నల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా నాబార్డ్ డీడీఎం క ృష? తేజ అన్నారు సోమవారం మండల పరిధిలోని సక్రు తాండల్లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి విక్రయించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రూప్సింగ్ మాజీ సర్పంచులు దేవారెడ్డి మనోహర్ పటేల్ నాయకులు సంజు పటేల్ వెంకట్ రావు పటేల్ కత్తె శివకుమార్ నిర్వాకులు సీఈఓ రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

### నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో : మే 12( పల్లె వెలుగు )** రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివ ృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలంశనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వఛరేద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సందరరేగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బుద్ధ పౌర్ణమి సందర్భంగా గౌతమ బుద్ధునికి విశేష పూజలు



**మే 12 పల్లె వెలుగు ఆళ్లగడ్డ** మండలం పడకండ్ల గ్రామ సమీపంలోని నరసరావుపేట మిద్దెల వద్ద సోమవారం బుద్ధ పౌర?మి సందరరేగా బౌద్ధారామ సేవా సమితి వారి ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాన్ని కీ.శే ఎలికంటి రామయ్య వారి కుమారులు స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మురార్జీ నారాయణ, వజ్రాలు, గోపాల్, గ్యాస్ పుల్లయ్య, నాగరాజు రామకోటి శ్రీపతి మార్కండేయ రామక ృష? తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పేలుబండ లక్ష్మీ రంగనాథ స్వామి బ్రహ్మ రథోత్సవం



**అమరాపురం పల్లె వెలుగు మే 12:** మండల పరిధిలోని పేలుబండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు మారే గౌడు వీరేష్ నాగరాజు ఆధ్వర్యంలో బ్రహ్మరథోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయకాలమే వివిధ రకాలైన హెూమాలను నిర్వహించి హెూమాధి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, మారేగౌడ్, వీరేష్ మరియు అర్చకులు పాల్గొన్నారు. రథాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసి శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి ఊరి ముందర వరకు భక్తులు గోవింద నామస్మరణంతో రతాన్ని లాగారు, పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు, శ్రీ రంగనాథ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవానికి బొరుగులు బెల్లం అరటికాయ టెంకాయని సమర్పించుకొని ఈ ప్రాంతం వాసులే కాకుండా కరా?టక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ బట్టర్ తెలిపారు. ఆలయ కమిటీ యజమానులు మారేగౌడ్, వీరేష్, నాగరాజ్, మాజీ సర్పంచ్ వీరన్న, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్, గిరీష్, పేల్బండ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న పుష్కరాల ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** రానున్న పుష్కరాల ఏర్పాట్లకు సమయం వున్నా గానీ ప్రణాళికలు రూపొందించి సిద్ధంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు.కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సోమవారం జరిగిన పుష్కరాల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రానున్న పుష్కరాలకు దేశం నుండే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.నియోజకవర్గంలో ఉన్న పుష్కర ఘాట్లు అభివ ృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచుకోవాలని సూచించారు.ఘాట్ల వద్ద అవసరమైన మేరకు విద్యుత్ సౌకర్యం,లైట్లు వంటి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు చెప్పారు.ఎంతో భక్తి శ్రద్ధలతో చేసే ఈ పుష్కరాల సందరరేగా నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయాలను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు సూచించారు.

## గంగమ్మకు సారెను సమర్పించిన తిరుపతి కమిషనర్ ఎన్ మౌర్య




**తిరుపతి చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర సందరరేగా తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం నుండి భాజా భజంతులతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా గంగమ్మ కు సారెను కమిషనర్ ఎన్.మౌర్య డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, కార్పొరేటర్లు, అధికారులు. తీసుకెళ్లి సమర్పించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసిన ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు



**అమరావతి చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు** ఆప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు డిసిసిబి చైర్మన్ గా నియమితులైన సందరరేగా సోమవారం అమరావతిలో గల ఎపి సచివాలయంలో ముఖ్యమంత్రి మరియు జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేసిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు.. ఆప్కాబ్ చైర్మన్ గా అవకాశం ఇచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ అప్కాబ్, డీసీసీబీ చైర్మన్ గా రైతులు అభివ ృద్ధికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తూ ప్రభుత్వ ప్రతిష‘ మరింత ఇనుమడింపజేస్తానని గన్ని తెలిపారు ఈ సందరరేగా ఆప్కాబ్ చైర్మన్గా గన్ని వీరాంజనేయులు ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణం..కమనీయం.. వైభోగం




## పట్టు వస్త్రాలు. ముత్యాల తలంబ్రాలు అందజేసిన మంత్రి సీతక్క. బ్రహ్మోత్సవాలకు లక్షకు పైగా తరలి వచ్చిన భక్తులు ఏటూరు నాగారం ఏఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల భారీ బందోబస్తు.

ములుగు జిల్లా బ్యూరో: మే 12 ( పల్లె వెలుగు ) మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణం లక్షలాదిగా తరలి వచ్చిన భక్తుల కోలాహలం మధ్య సోమవారం మధ్యాహ్నం 12.35 గంటలకు పౌర?మి అభిజిత్ లగ్నంలో స్వామి కళ్యాణం కమనీయంగా అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ఆగమ శాస్త్ర పండితులు, యాజ్ఞికులు, రుత్విక్కుల ఆధ్వర్యంలో వేదమంత్రోఛ్చారణలతో రమణీయంగా కళ్యాణం జరిపించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి మంత్రి సీతక్క పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నుండి కంచెర్ల గోపన్న వారసుడు కంచెర్ల శ్రీనివాస్ సైతం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. కళ్యాణాన్ని తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్, మహారాష్ట్రల నుంచి లక్ష మందికి పైగా భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ మండపానికి సంబధిశల వేలాదిగా భక్తులు కూర్చోగా కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా అధికారులు భారీ సైజు ఎల్ ఈ డీ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.

**కళ్యాణ తంతును తెలుగులో అనువదించిన స్థలసాయి** శ్రీ లక్ష్మీన ృసింహస్వామి ఆదిలక్ష్మీ-చెంచులక్ష్మీల కళ్యాణం భక్తులకు అర్థమయ్యే రీతిలో సాంస్కృత మంత్రోచ్ఛారణలను తెలుగులోకి అనువదించి వివమర్శి చెప్పేందుకు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుండి రామాయణ పారాయణ వేదపండితుడు స్థలసాయి హాజరై బ్రహ్మోత్సవాల ప్రతి ఘటనను భక్తులకు తెలుగులో వివమర్శి అనువదించారు. ఆగమ శాస్త్ర పండితులు మంత్రోచ్ఛారణ చేస్తుండగా పురాణాలు ఇతిహాసాలను తెలుగులో అనువదించి భక్తులకు అర్థమయ్యేలా చెప్పారు. కళ్యాణ తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చిన సందర్శకులకు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు హేమాచలం కళ్యాణ మండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను వాలంటీర్లు అందజేశారు. ఆలయ ప్రాంగణమంతా చలువ పందిర్లు, పచ్చి పూల అలంకరణలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూలైన్లు, తిరుమల తిరుపతి దేవస్థానం కు చెందిన వాలంటీర్లతో ఏర్పాట్లు చేశారు.

**తలంబ్రాలకోసం ఎగబడ్డ భక్తులు** శ్రీ లక్ష్మీన ృసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణంలో జీలకర్ర బెల్లం, తాళిబొట్టు, తలంబ్రాల అనంతరం వివాహ తంతును పూర్తి చేసినట్లు రుత్విక్కులు ప్రకటించి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను యాగశాలకు తరలించే క్రమంలో కళ్యాణ మండపంకు ఇరువైపులా ఉన్న భక్తులు కళ్యాణ మండపం పైకి ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో వారిని కంట్రోల్ చేయడం పోలీసులకు కష్టంగా మారింది. వెంటనే రోప్ పార్టీని రంగంలోకి దింపిన పోలీసులు ఉత్సవ విగ్రహాలను భారీ బందోబస్తు మధ్య యాగశాలకు సురక్షితంగా తరలించారు.

**చింతామణి వద్ద సందర్శకుల రద్దీ** బ్రహ్మోత్సవ కళ్యాణం కు హాజరైన భక్తులు చింతామణి సెలయేరు సందర్శించి స్నానాలు చేసేందుకు నీటిని పట్టుకునేందుకు పోటీలు పడ్డారు. గర్భాలయంలోని స్వామివారి పాదాల చెంత నుండి ప్రవహించే చింతామణి సెలయేటి నీటికి ఎంతో ప్రాముఖ్యత ఉండడంతో బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులు చింతామణి చేరుకుని స్నానాలు చేసి గరాళీయంలో స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. గురువారం లక్షలాదిగా తరలి వచ్చిన భక్తుల సౌకర్యార్థం చింతామణి వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో మరిన్ని సౌకర్యాలు కల్పించాలి ఉండాల్సింది అసౌకర్యాలపై భక్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు. భారీ బందోబస్తు బ్రహ్మోత్సవాలకు మంత్రి సీతక్క తో పాటు పలువురు ప్రముఖులు హాజరుకావడంతో ఏటూరునాగారం సబ్ డివిజన్ ఏఎస్పీ, సీఐ శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి ల ఆధ్వర్యంలో గుట్టపై భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం ఎస్సైలతో పాటు హెడ్ క్వాటర్ నుండి మరో ఇద్దరు ఆర్ ఎస్సైలు సుమారు 117 మంది సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కళ్యాణం తిలకించేందుకు మూడు రాష్ట్రాలకు చెందిన సుమారు లక్షకు పైగా భక్తులు వస్తున్నట్లు అంచనా వేసిన పోలీస్ అధికారులు పోలీస్, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పెద్ద సంఖ్యలో కార్లు, ట్రావెల్ వెహికిల్స్, ఆటోలలో హాజరయ్యే భక్తుల కోసం గుట్టకు కిలోమీటర్ దూరంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. పోలీసు బలగాలు ట్రాఫిక్ నియంత్రణకు అడుగడుగునా భద్రతా చర్యలు చేపట్టడం తో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. కళ్యాణం తర్వాత తిరుగు ప్రయాణంలో భక్తుల వాహనాల రద్దీ పెరగడంతో అక్కడక్కడ ట్రాఫిక్ జాం ఏర్పడి భక్తులు ఎండలో కొంత ఇబ్బంది పడ్డారు. జాతరకు హాజరైన భక్తుల భద్రతే లక్ష్యంగా తమ సిబ్బంది పని చేసినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు.

**భక్తులకు నర్సింహసాగర్ గ్రామస్తుల మహా అన్నదానం** బ్రహ్మోత్సవం కళ్యాణం తిలకించేందుకు హాజరైన లక్ష మంది భక్తులకు సోమవారం మండలంలోని గాంధీనగర్, నర్సింహసాగర్ గ్రామాలకు చెందిన దాతలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణంకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు అన్నదాన నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. శ్రీ హేమాచల లక్ష్మీ న ృసింహుని బ్రహ్మోత్సవాల్లో తమ గ్రామాల నుండి 15 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణం రోజు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానంలో గ్రామస్తులు ఆచంట శ్రీనివాస్, దోనేపూడి ప్రభాకర్, దోనేపూడి వెంకట్రావు, ఈడ్పుగంటి దేవేందర్, గాదె ప్రవణ్ కుమార్, నరసింహారావు, హరికృష్ణ?, వెంకన్న, దొప్పలపాటి అప్పారావు, సీతారామయ్య, ఉప్పలపాటి ప్రభాకర్, మల్లేష్ యాదవ్, కరుటూరు సాయికుమార్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**భక్తులకు ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ** బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులకు శ్రీ లక్ష్మీనరసింహ భక్త మండలి ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా స్వామి వారి కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు తాము చల్లని మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## తుర్కపల్లి జాతరాలో మహిళ మనుల కుస్తీ పోటీలు.




నారాయణఖేడ్ మే /12 / పల్లె వెలుగు మహిళలు మేము దీంట్లో తక్కువ అన్నట్టుగా నారాయణఖేడ్, మండల్ తుర్కపల్లి గ్రామంలో సోమవారం నాడు భూలక్ష్మి జాతరలో కుస్తీ పోటీలకు దిగిన మహిళలు పురుషులతో దీటుగా పురుషులనే మట్టి కరిపించిన మహిళలు తెలంగాణలోని వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతం ఓ మారుమూల గ్రామంలో మహిళలు కుస్తీ పోటీలు పాల్గొనడంతో పోటీలను వీక్షిస్తున్న జనాలు ఆసక్తిగా గమనిస్తూ ఈలలు కేరింతలతో కుస్తీ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలు మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడ మండల్ కస్తూరి బా విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న బాలమణి, నికిత, శిరీష, మౌనిక, విద్యార్థినీలు కోచ్ శ్రీనివాస్ మాస్టర్ ప్రోత్సాహంతో కుస్తీ పోటీల్లో పాల్గొంటున్నామని గత రెండు సంవత్సరాల నుండి ఎక్కడ కుస్తీ పోటీలు జరిగిన అక్కడ%ఎల% వెళ్లి పాల్గొంటున్నామని అన్నారు. వేరే కాకుండా కరా?టక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన మహిళలు గీత, స్వరూప కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించగా విజేతలకు రూపాయలు 10 నుండి 100,500 వరకు కుస్తీ పోటీ నగదు బహుమతిని అందించారు. చివరికి పోటీ విజేతకు రూ.5000 బహుమతిని అందించిన నిర్వాహకులు.

## రామాలయం గుడిని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క..



ములుగు జిల్లా ప్రతినిధి మే 12 పల్లె వెలుగు ఈ రోజు ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామములో మితంగా నిర్మించిన రామాలయం గుడి ని ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములవారి దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని అదే విధంగా ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉండాలని రాష్ట్ర ప్రజలందరు పచ్చని పంట పొలాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాముల వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## ఎరుకల నాంచారమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్




ములుగు జిల్లా ప్రతినిధి మే 12 పల్లె వెలుగు వెంకటాపూర్ (రామప్ప). ములుగు జిల్లా వెంకటాపూర్(రామప్ప) మండలం రామాంజపురం గ్రామ శివారులో 800 ఏళ్ల నాటి కాకతీయుల కాలంలో నిర్మించిన ఎరుకల నాంచారమ్మ తల్లిని ఈరోజు సోమవారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు .. దర్శించుకున్నారు. ముందుగా ఎరుకల నాంచారమ్మ జాతర కమిటీ నిర్వాహకులు, ఎరుకల సంఘం నేతలు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళు, బోనాలు ఎత్తుకుని శివ సత్తుల పూనకాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జాతరలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎరుకల కులస్తులకు ముందుగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎరుకల కులస్తుల ఆరాధ్య దైవం నాంచారమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. వచ్చే నాంచారమ్మ జాతర కల్లా మంత్రి సీతక్కతో మాట్లాడి రామాంజపురం మెయిన్ రోడ్డు నుండి జాతర ప్రాంగాణం వరకు సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చూస్తానన్నారు. ఎరుకల కులస్తుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



## రానున్న రోజులలో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం... మంత్రి సీతక్క




ములుగు జిల్లా బ్యూరో: మే 12 ( పల్లె వెలుగు మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జీ, మంగపేట మండలం ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, ఆలయ పూజారులు ఉన్నారు.

## హలో ముదిరాజ్...! ఛలో వెంకటాపూర్ (రామప్ప) ములుగు..





ములుగు జిల్లా ప్రతినిధి మే 12 పల్లె వెలుగు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (%వీజూా% ) ఆధ్వర్యంలో జరగబోయే సభ %ఛ% ర్యాలీ కి సంబంధించిన ప్రచారం లో భాగంగా, ఈరోజు %వీజూా% వ్యవస్థాపక అధ్యక్షులు %ణతీ%.కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ . మరియు రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు...

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ మరియు ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో, ఈ నెల 25%వ% ఆదివారం వెంకటాపూర్ లో జరగబోయే భారీ బహిరంగ సభ మరియు చైతన్య ర్యాలీకి, తెలంగాణలో ఉన్న ముదిరాజులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున ముదిరాజులందరూ కూడా ఈ సభలో రాజకీయ పార్టీలకి, వివిధ సంఘాలకి అతీతంగా ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు... అందులో భాగంగా ఈరోజు ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామం లోని ముదిరాజ్ పెద్దలని కలిసి ఈ సభకి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ప్రెసిడెంట్ సొద రఘు ముదిరాజ్ జంగాలపల్లి సొసైటీ చైర్మన్ గంగుల సాంబయ్య గారిని ఈ సభకి ఆహ్వానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో %వీజూా% ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ , ములుగు జిల్లా నాయకులు పిట్టల స్వామి ముదిరాజ్, అల్లం ముగ్గయ్య ముదిరాజ్, పిట్టల రాజు ముదిరాజ్, పిట్టల సదయ్య ముదిరాజ్, రేగుల కొమురయ్య ముదిరాజ్, మొగిలి ముదిరాజ్, రేగుల ఐలయ్య ముదిరాజ్,రేగుల రఘుపతి ముదిరాజ్, చిట్ల రఘు ముదిరాజ్ మదబోయిన ప్రవీణ్ ముదిరాజ్, అల్లం రఘు ముదిరాజ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి. మెదక్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం





## అమర జవాన్లకు ఘన నివాళు లర్పించిన జిల్లా కమిటీ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్

మెదక్ టౌన్: మే 12( పల్లె వెలుగు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయి ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జిల్లాలోని ఎలక్ట్రికల్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ముందుగా భారత్ పాకిస్తాన్ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి అక్రమాలపై బాధ్యతగల భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ స్పందించాలని, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న ప్రయత్నాల్లో మేధావులు, విద్యావంతులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిత్వాన్ని శక్తివంతంగా తయారు చేసుకుని సమాజ అభివృద్ధిలో, దేశాభివృద్ధిలో నాయకులుగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. సమాజం, సంఘం అంటే తెలియని వాళ్ళు కూడా సంఘాలు సంస్థలు పెట్టుకొని తమ వ్యక్తిగత స్వార్థం కోసం వినియోగించుకుంటున్నారని దీనివల్ల ప్రజల్లో అయోమయం నెలకొనే పరిస్థితులు వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘాలను, సంస్థలను ఉపాధిగా మార్చుకునే వ్యక్తులను సమాజం గుర్తిస్తున్నదని ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ నిర్విరామ కృషి చేస్తున్నది ఆయన స్పష్టం చేశారు. ఎంతో ఘనంగా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించిన మెదడు జిల్లా నాయకులను ఆయన అభినందించారు. మెదక్ జిల్లా సమస్యల పరిష్కారంలో తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాముల నారాయణ, తోట రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పల్లె రాజు ముదిరాజ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాస ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్, పోగుల రాధాకృష?, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, మెదక్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ మరియు పలు మండలాల అధ్యక్షులు సంద్ర సుదర్శన్, దామోదర్ తదితరులతో పాటు జిల్లాలోని అన్ని మండల కమిటీల ప్రతినిధులు, నాయకులు,

సామాజిక ఉద్యమ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రఖ్యాత తెలంగాణ ఉద్యమ కవి గాయకులు రమేష్ ఆలపించిన గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు విద్యావంతులు మేధావులకు మెదక్ జిల్లా కమిటీలోకి, పలు మండల కమిటీలలోకి ఆహ్వానించి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మెదక్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి మెదక్ జిల్లా అధ్యక్షులు ములకల సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. మెదక్ చర్చిని సందర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి ( టి జి ఎస్ ) అధ్యక్షుడు డాక్టర్ మొగుల్ల భద్రయ్య

జిల్లాస్థాయి సమావేశం అనంతరం ప్రఖ్యాత మెదక్ చర్చిని ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య తదితరులతో కలిసి సందర్శించారు.

# వడ దెబ్బ బారిన పడొద్దు, తగు జాగ్రత్తలు పాటించండి

## ప్రభుత్వ పథకాలపై సారధి కళాకారుల అవగాహన కళాజాత



ములుగు జిల్లా బ్యూరో: మే 12( పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలు అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కోఆర్డినేటర్ ఈర్ల సాగర్ కళాబృందం కళాజాత నిర్వహించారు. సోమవారం మల్లంపల్లి మండలం భూపాల్ నగర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి, గృహ జ్యోతి, రైతు భరోసా పథకాలపై మరియు వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత నిర్వహించి తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఎండి రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్ గోల్కొండ బుచ్చన్న అమ్మ పాట తిరుపతి బోడా కిషన్ కనకం రాజేందర్ రామంచ సురేష్ రేల కుమార్ భాస్కర్ నరేష్ దీపక్ శ్రీలత శోభ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి రథోత్సవం,



బాపట్ల చీఫ్ బ్యూరో మే 12 పల్లె వెలుగు బాపట్లలోని, భావపురి కాలనీలో కొలువైన శ్రీ మత్స్యందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి 1432వ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నాడు స్వామి వారి దివ్యరథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ,ఎంపి తెన్నేటి కృష? ప్రసాద్ ,బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గారు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. స్వామి వారి రథోత్సవ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సవర్తించారు



# కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు






## ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సరస్వతి నది పుష్కరాలు ప్రారంభం

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 12: దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అదుతేమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు

చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉ ండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం:

హైదరాబాద్ నానక్ రామ్ గూడ:( పల్లె వెలుగు ) మే 12: తెలంగాణ రాష్ట్రం ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "తెలంగాణ రైజింగ్" అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు. నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అదుతే నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదికగా వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు. "హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ( జి సి సి %०%) హబ్ గా మారింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, ఏ ఐ –రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తాం.తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లో గానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. స్వయం సహాయ సంఘాల (ఎస్ హెచ్ జి) ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోంది. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నాం. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం. భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా 'ఏ ఐ సిటీ' కూడా ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర?యాలు తీసుకున్నాం. 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ రూ 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే ?1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు లభించాయి." అని ముఖ్యమంత్రి వివరించారు.




# సుమారు రూ,3 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిది అందించిన మంత్రి కొలుసు పార్థసారధి



కేవలం 9 నెలల్లో 332 మందికి గాను చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబాలకు సుమారు రూ,3 కోట్లు అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మెరుగైన వైద్యం కోసం రూ.53 లక్షల ఎల్ వో సి మంజూరు /నూజివీడు, చీఫ్ బ్యూరోమే12 నంది పత్రిక::అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కేవలం 9 నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిది నుండి 332 మందికి గాను 2,46,69,602,కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు,304 మందికి 1,94,22,029, కోట్లు, మరియు 28 మందికి గాను ఎల్, ఓ, సి, రూ, 52,47,573,లక్షలు అందించామని తెలిపారు,ఆనారోగ్యంతో బాధపడుతున్నావారి కుటుంబాలకు చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి దృష్టికి తీసుకురాగా మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్, ఓ, సి, లు, రూ,52,46,68,602 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.మరియు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,2 కోట్లు చెక్కులు బాధితులకు అందించమన్నారు, ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,ముఖ్యమంత్రి సహాయ నిధినుండి చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు, వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు,ఏ ఒక్క పేదవాడు డబుటు లేక మెరుగైన వైద్యానికి దూరం కకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు,

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com